జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 11 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 95 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:46 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## భారతీయ విద్యార్థిని హింసించిన తీరుపై విమర్శలు

**చట్టవిరుద్ధమైన వారికి యూఎస్‌లో ప్రవేశం లేదు**
**చట్టబద్ధ ప్రయాణికులకు స్వాగతం ఉంటుందని వివరణ**

న్యూఢిల్లీ,జూన్10(ప్రజాజ్యోతి): భారతీయ విద్యార్థి పట్ల అమెరికా అధికారులు ప్రవర్తించిన తీరు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్న వేళ అమెరికన్ ఎంబసీ దీనిపై వివరణ ఇచ్చుకుంది. న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో

మిగతా1 2లో..

## దెబ్బకు దెబ్బతీస్తాం

**పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం**
**ఇలాగే కొనసాగితే పాక్‌లో చొచ్చుకు వెళ్లి దాడిచేస్తాం**
**విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు హెచ్చరికలు**

బ్రసెల్స్,జూన్10(ప్రజాజ్యోతి): ఉగ్రదాడులతో రెచ్చగొడితే పాక్‌స్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి మరీ భారత్ దాడులు చేస్తుందని విదేశాంగ శాఖ మంత్రి

మిగతా 2లో..

## రూ.2,125కోట్ల పెట్టుబడులు

- బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం
- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకుపైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,జూన్10(ప్రజాజ్యోతి): తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ- శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి

మిగతా 2 లో..

## 14న గద్దర్ అవార్డుల వేడుక

**ముస్తాబవుతున్న హైటెక్స్ వేదిక**

హైదరాబాద్,జూన్10(ప్రజాజ్యోతి): జూన్ 14న గద్దర్ అవార్డుల వేడుకను అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకోనుండడం పట్ల అవార్డుల విజేతలు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు


మిగతా 12 లో..

# సుదీర్ఘ మంతనాలు

## ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్

- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో సీఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి ఉత్తమ్

**తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు.**



హైదరాబాద్,జూన్10(ప్రజాజ్యోతి): పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్లు సమాచారం.

మిగతా 2 లో..

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

**ఈ మేరకు డీపీఆర్ సిద్ధంచేయాలి**
**మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు**



హైదరాబాద్,జూన్10(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయపడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశ మైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు,

మిగతా 2 లో..

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

- మరోమారు కేసీఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కేసీఆర్ హాజరయ్యేలా ప్లాన్



గజ్వేల్,జూన్10(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల

మిగతా 2 లో..

## బస్‌పాస్ ధరల పెంపుపై నిరసన

**బస్‌భవన్ ముట్టడికి కవిత యత్నం**
**రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్**
**బస్‌భవన్ ఎదుట బీఆర్ఎస్‌వి మెరుపు ధర్నా**

హైదరాబాద్,జూన్10(ప్రజాజ్యోతి): తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా

మిగతా 2 లో..



## స్థానికులకే ఉద్యోగాలు

**ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు**
**ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు**
**గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి**
**ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క**

హైదరాబాద్,జూన్10(ప్రజాజ్యోతి): ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా జిఓ నెం. 3ను పునరుద్ధరించాలన్న పక్రియను

మిగతా 12 లో..

## జూలైలో ఇంజనీరింగ్ కౌన్సిలింగ్

**ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి**

హైదరాబాద్,జూన్10(ప్రజాజ్యోతి): వచ్చే జులై మొదటివారంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆగస్టు 14లోపు ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ పక్రియ పూర్తి చేస్తామన్నారు. అనుమతి లేకుండా కొందరు విద్యాసంస్థలు నడుపుతున్నారు.. వాటిలో

మిగతా 12 లో..



## ఆషాఢ బోనాలకు 20కోట్లు విడుదల



**శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి**
**హైదరాబాద్‌కు పేరు తెచ్చేలా బోనాల నిర్వహణ**
**అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖ**

హైదరాబాద్,జూన్10(ప్రజాజ్యోతి): నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు.జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ

మిగతా 2 లో..

# సంపాదకీయం

## అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్దతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగం అన్నది ఏ రాష్ట్రానికైనా ప్రాధాన్యరంగం కావాలి. ఏకోపాధ్యా స్కూళ్లను మరింతగా మెరుగు పరచి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. దీంతో నిరుద్యోగ సమస్యా తీరవచ్చు. ఆర్థికంగా భారమైనా విద్యాయరంగానికి కేటాయింపులు పెంచి అనుత్పాదక రంగాలకు, ఉచితపథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే విద్యారంగం పటిష్టం కావడంతో పాటు..అక్షరాస్యతా ఉద్యమం ముందు సాగగలదు.



# ఆషాఢ బోనాలకు 20కోట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి..

దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు.గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోమెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు.
డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు-న్నట్లు- మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు- కేటాయించింది.
పండుగకు ముందు దేవాలయాల అభివృద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.
ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి గుర్తింపు తీసుకొచ్చే బోనాల ఉత్సవాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. బోనాల పండుగను ఏ అడ్డంకులు లేకుండా నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ, శానిటేషన్, రెవెన్యూ, లైటింగ్, వాటర్ ఫెసిలిటీ-, కంట్రోల్ రూమ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. పోలీసు శాఖ లా అండ్ ఆర్డర్ పరంగా అప్రమత్తంగా ఉండాలి. అన్ని శాఖలతో సమన్వయం పెంచి పండుగ వేళ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు తమ బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా, భక్తి భావంతో సేవగా భావించి ప్రతి చర్యను శ్రద్ధగా చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

# సుదీర్ఘ మంతనాలు

మొదటిపేజీ తరువాయి..

దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.



## రూ.2,125కోట్ల పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేథలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది.13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిషత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ- ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ- సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# బస్‌పాస్ ధరల పెంపుపై నిరసన

మొదటిపేజీ తరువాయి..

కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు



## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

## భారతీయ విద్యార్థిని హింసించిన తీరుపై విమర్శలు

మొదటిపేజీ తరువాయి..

విమానం దిగిన అతడ్ని సెక్యూరిటీ అధికారులు అడ్డుకున్నారు. తలను నేలకేసి నొక్కిపెట్టి హింసించారు. ఇదుకు సంబంధించిన వీడియో వైరల్ అయ్యింది. ఈ ఘటనను భారతీయులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో భారత్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధమైన ప్రయాణికులను అమెరికా స్వాగతిస్తూనే ఉంటుందని పేర్కొంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి తమ దేశంలోకి ప్రవేశించే హక్కు లేదని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. 'మా దేశంలోకి వచ్చే చట్టబద్ధమైన ప్రయాణికులను అమెరికా స్వాగతిస్తూనే ఉంటుంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి యూఎస్‌ను సందర్శించే హక్కు లేదు. అక్రమ ప్రవేశం, వీసాల దుర్వినియోగం, యూఎస్ చట్టాలను ఉల్లంఘించడాన్ని మేము సహించము. వారిని మా దేశంలోకి అనుమతించబోము' అని భారత్‌లోని యూఎస్ ఎంబసీ తన టీ-÷-వట్‌లో పేర్కొంది. ప్రస్తుతం ఈ టీ-÷-వట్ వైరల్ అవుతోంది.కాగా, రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆ దేశంలో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి స్వదేశాలకు పంపుతున్నారు. ఈ క్రమంలో భారత్‌కు చెందిన ఓ విద్యార్థి న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే అక్కడి పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. నేలపై పడుకోబెట్టి, చేతులకు బేడీలు వేశారు. వీసా రద్దయిందని, చట్ట వ్యతిరేకంగా అమెరికాలోకి ప్రవేశించావని చెప్తూ తిరిగి వెనక్కి పంపించారు. ఎయిర్‌పోర్ట్‌లో ఈ వీడియో తీసిన కునాల్ జైన్ అనే ప్రవాస భారతీయుడు సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. సదరు విద్యార్థి మాటతీరు చూస్తుంటే హర్యానాకు చెందిన వ్యక్తిగా అనిపించాడని పేర్కొన్నాడు. కలలను సాకారం చేసుకోవడానికి వచ్చానని, ఎవరికీ హాని తలపెట్టేందుకు రాలేదని.. విద్యార్థి బోరున విలపిస్తున్నా పట్టించుకోకుండా నేరస్థుడి పట్ల వ్యవహరించినట్టు- ప్రవర్తించారని చెప్పాడు. ప్రత్యక్ష సాక్షిగా ఈ దారుణంపై స్పందించలేని, నిస్సహాయ స్థితిలో చూస్తూ ఉండిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశాడు.

## దెబ్బకు దెబ్బతీస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఎస్.జైశంకర్ దాయాది దేశాన్ని మరోమారు హెచ్చరించారు. పహల్గాం వంటి పాశవిక ఉగ్రదాడులకు టెర్రరిస్టు సంస్థలు, వారి నేతలు పాల్పడితే దెబ్బకు దెబ్బ తీస్తామని స్పష్టం చేశారు. బహిరంగంగా పాక్ ఉగ్రవాదులకు శిక్షణను ఇస్తూ వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్నారని, దీనిని ఇకముందు సహించేది లేదన్నారు. పహల్గాం ఉగ్రదాడికి జవాబుగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నెల రోజుల అనంతరం యూరప్‌లో జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు బహిరంగంగానే పాకిస్థాన్ శిక్షణ ఇస్తూ, వారిని ఇండియాపైకి ఉసిగొలుపుతోందని కేంద్రమంత్రి దుయ్యబట్టారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. భారత్‌పై దాడులకు ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా పాకిస్థాన్ మార్చుకుందని, ఇదే రెండు దేశాల మధ్య సమస్యలకు దారితీస్తోందని చెప్పారు. పాక్‌తో గత నెలలో యుద్ధం చెలరేగడానికి దారి తీసిన పరిస్థితులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా? అనే ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. ఉగ్రవాదంతో ఉద్రిక్తతలు పెంచడానికే వాళ్లు కట్టుబడి ఉంటే ఆ పరిస్థితులు ఉన్నట్టేనని ఆయన సమాధానమిచ్చారు. యుద్ధం సందర్భంగా జరిగిన నష్టంపై కేంద్రమంత్రిని ప్రశ్నించగా.. సంబంధిత అధికారులు ఇందుకు సిద్ధంగా ఉన్నప్పుడు వెల్లడిస్తారని చెప్పారు. ఉగ్రవాదం అనేది ఏ రెండు దేశాలకో సంబంధించిన అంశంగా చూడరాదని, ప్రపంచ సమస్యగానే చూడాలని అన్నారు.

**PUBLIC NOTICE**

This to inform to the general public at large that, Rayella Krishnaveni W/o Rayella Venkat Narsaiah R/o H.No. 5-32, Raja Rajeshwara Nagar, Dist. Adilabad is the owner of Plot No. 75, measuring 30'x60'=1800 Sq Ft, in Sy. No. 56/1, 56/2, 56/3 & 56/4, situated at Mavala, Adilabad.
That, the original link document No. 686/2003 is been lost.
If anyone has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title.
If anyone finds the above document kindly handover to undersigned.
If no objection is received within 7 days, and if any claim and objection arise, it shall be deemed to have been waived.
Dt: 10-06-2025

**Bipin Kumar Patel**
Advocate,
ADARSH Building,
N.H.No.7, Adilabad
**Cell: 9440005500**

**CORRECTION**

I, Venna Kasthuri Kesari (old name)W/0: Venna Pradeeptha Kesari (old name)R/0:10-2-173, Nehru Basthi, near Rama Talkies, Kothagudem, Bhadradri Kothagudem Dist., Telangana-507101 To be changed KASTHURI KESARI VENNA (New name)W/o: VENNA PRADEEPTA KESARI (new name)D/o: BENNY KANTHAIAH (new name)Date of birth: 10-01-1962 (old)To be changed 10-01-1961 (new DOB)For all purposes

# జిల్లాలో సాగునీటి త్రాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర పెట్రోలియం సహజ వనరులు గ్యాస్ సంయుక్త కార్యదర్శి వినోద్ శేషన్





**కొమరంభీం జిల్లా ప్రతినిధి జూన్ 10 ప్రజాజ్యోతి :** జిల్లాలోని సాగునీటి త్రాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర పెట్రోలియం సహజ వనరులు గ్యాస్ సంయుక్త కార్యదర్శి వినోద్ శేషన్ అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ రెడ్డి భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి నీటిపారుదల మిషన్ భగీరథ గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సాగునీటి వనరుల రక్షణ నీటి వినియోగం, త్రాగునీటి వనరుల ద్వారా ఇంటింటికీ నీరు అందించడం అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలకు శుద్ధమైన జలాన్ని సరఫరా చేయడం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా కేంద్ర పెట్రోలియం సహజ వనరులుగ్యాస్ సంయుక్త కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న తాగునీటి వనరుల ద్వారా సాగు భూములకు నీటిని అందించాలని చెరువులు కుంటలు, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించి వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. సాగునీటి వనరుల ద్వారా వ్యవసాయ రంగమే కాకుండా మత్స్య సంపదను పెంపొందించడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి గ్రామంలో ఇంటింటికి, అంగన్వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు శుద్ధమైన జలాన్ని అందించాలని ప్రతి వర్షపు నీటిబొట్టుని నిల్వ చేయాలని తెలిపారు. జగన్నాధపూర్ ప్రాజెక్టు పెండింగ్ పనులపై నీటిపారుదల శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 భారీ నీటిపారుదల ప్రాజెక్టు, 3 మధ్య తరహా ప్రాజెక్టులు 574 చెరువులు కుంటలు 13 లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా సాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి నీటిబొట్టును రక్షించేందుకు పర్కులేషన్ ట్యాంకులు ఫారం పాండ్లు ఏర్పాటు చేస్తున్నామని మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి గ్రామానికి ఇంటింటికి అంగన్వాడి కేంద్రాలకు పాఠశాలలకు శుద్ధ జలాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు అంతకుముందు కేంద్ర బృందం గుండి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఇండ్లు అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలకు శుద్ధ జలం అందిస్తున్న తీరును పరిశీలించారు కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు నీటిపారుదల శాఖ అధికారులు గుణవంతరావు ప్రభాకర్, మిషన్ భగీరథ అధికారి సిద్ధిఖీ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల డబ్బుల కోసం రోడ్డెక్కిన రైతులు

- జొన్నల డబ్బులు, రైతు భరోసా డబ్బులు కోసం ఆందోళన చేసిన అఖిల పక్ష రైతులు.
- జొన్నల డబ్బులు వెంటనే అకౌంట్లలో వేయాలి... రైతుల ర్యాలీ, ధర్నా!




**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 10 :** బజారత్నూర్ కేంద్రంలో రైతుల ఆందోళన అన్నం పెట్టే రైతును మోసం చేయడం సిగ్గు చేటని, మా జొన్న డబ్బులు వెంటనే విధుల చేయాలనీ,రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలని మంగళవారం రోజు బజార్ హత్నూర్ మండల కేంద్రంలోఅఖిల పక్ష రైతులు ఆందోళన కార్యక్రమంచేపట్టారు. మొదట ఫ్లెక్సీ ప్రదర్శన చేస్తూ జై జవాన్, జై కిసాన్ అని నినాదం చేస్తూ ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లి ధర్నా చేసి తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు మెమోరాండం అందించారు. తమ జొన్న పంట కొనుగోలు చేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు డబ్బులు చెల్లించలేదని బజార్ హత్నూర్ మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించిన రైతులు మాట్లాడారు. జొన్నలను కొనుగోలు చేసిన ప్రభుత్వం నెల రోజులకు పైన దినాలు గడుస్తున్నా డబ్బులు చెల్లించలేదని వేంటనే తమ డబ్బులు చెల్లించాలని వినతిపత్రంలో కోరారు. అదేవిధంగా ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి రైతుబంధు పెంచి రైతు భరోసా గా 15 వేల రూపాయలు అందిస్తానని మోసం చేశారని మండి పడ్డారు. తక్షణమే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,అన్నం పెట్టే రైతులను మోసం చేస్తే బాగుపడరని అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, వినిల్, శంకర్, సాయన్న, రాజన్న, గోవింద్, శ్రీనివాస్, చిన్నయ్య, దేవరావ్,శ్రీనివాస్, ధర్మయ్య తదితర పలువురు అఖిల పక్ష రైతులు పాల్గొన్నారు.

# రోడ్లపై పడిన చెట్లను తొలగించిన బోథ్ పోలీసులు

- సమస్యల స్పందిస్తాం
- పనికి అన్నివేళలా సిద్ధం
- సదా ఎల్లవేళలా మీ సేవలో అంటున్న బోథ్ పోలీసులు
- రాత్రి పగలు తేడా లేకుండా తమ కర్తవ్యం నిర్వహణ
- రహదారిపై రాత్రి వేళలో వృక్షాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది
- ఎస్సై ప్రవీణ్ తన సిబ్బందితో అర్ధరాత్రి సమయంలో తొలగింపు
- రక్షకభటులంటేనే రాత్రి పగలు తేడా లేదు అని నిరూపిస్తూ
- ఎస్సై ప్రవీణ్ సేవలను కొనియాడుతున్న ప్రజలు


**బోథ్, జూన్ 10 (ప్రజా జ్యోతి) :** బోథ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్ సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లపై ఎక్కడికక్కడ చెట్లు విరిగిపడడంతో వెంటనే స్పందించిన తన సిబ్బందితో రాత్రి సమయం అని చూడకుండా రోడ్లపై చెట్లను తొలగింప చేసి రాక పోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చేశారు. ముఖ్యంగా బోథ్ సోనాల మండలాలలో ని గ్రామాలైన కౌట బి,సాకేర అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ అయినా ఘన్ పూర్ సోనాల మార్గమధ్యలో రహదారిపై చెట్లు విరిగిపడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఎస్సై ఎల్ ప్రవీణ్ తన సిబ్బందితో హుటాహుటిన ఆ మార్గాలలో చేరుకొని విరిగిపడిన చెట్లను జెసిబి సహాయంతో తొలగింప చేశారు. చెట్లను వెంటనే తొలగించడం పట్ల ఇరు మండలాల ప్రజలు ప్రయాణికులు ఎస్సై ఎల్ ప్రవీణ్ సేవలను కొనియాడుతున్నారు. అంతేకాకుండా రక్షక భటులంటేనే రాత్రి పగలు తేడా లేకుండా అన్నివేళలా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నామని నిరూపించిన ఘటనలు కోకోల్లాలు. ఏదేమైనా సదా సమాజ సేవలో మీకోసమే బోథ్ పోలీస్ అంటూ సాగడం చాలా అభినందించ ఆనందింప తగిన విషయమని పలు సోషల్ మీడియా వేదికగా యువత పోలీసుల సేవలకు సెల్యూట్ అంటూ ఇలాగే సాగిపోవాలని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.



## రెండవసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌కు మంత్రి సీతక్క సన్మానం

**ఖానాపూర్ జూన్ 10( ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లోని ప్రజా భవనంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కని మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు పార్టీ వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించాలని సీతక్క కోరారు.

## ఖానాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేసిన బిజెపి శ్రేణులు



**ఖానాపూర్ జూన్10 (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని పురపాలక సంఘంలో నరేంద్రమోదీ ఫోటో పెట్టా లని పలుసార్లు విన్నవించినా నిర్లక్ష్యం వహించ డంతో బీజేపీ నాయకులు తమ సొంత డబ్బులతో ప్రధాని నరేంద్రమోదీ ఫోటోని మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేశామని పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్ అన్నారు కార్యక్రమంలో అనిల్ రావు, జెట్టి సురేందర్, సందుపట్ల శ్రావణ్, కొండవేని రమేష్, దాసరి శ్రీనివాస్, పంబల ప్రశాంత్, బొండిగల్ల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమేష్ సేవలు అభినందినీయం

- నిత్యం మహిళలు పూజించే మర్రిమాను పరిసరాలు అస్తవ్యస్తం
- వటవృక్ష పరిసరాలను శుభ్రం చేయించిన సామాజిక కార్యకర్త
- చట్ల ఉమేష్ మంచి మనసుకు మహిళల దీవెనలు
- మర్రిమాను మార్గం కోసం మహిళల మొర
- మొరం పోయించి మొక్కులకు సిద్ధం చేసిన ఉమేష్ శభాష్
- చట్ల చెట్టు అంత సేవ - నీడ లాంటి నిర్మలమైన నిండు మనసుకు నీరాజనం
- బోథ్ పట్టణ పదవ వార్డ్ కాలనీ మహిళలు



**బోథ్, జూన్ 10 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు, సొసైటీ డైరెక్టర్ చెట్ల ఉమేష్ సేవలు అభినందనీయమని 10వ వార్డు మహిళలు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు సురేష్ వైద్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పదవ వార్డులో మహిళలు వటవృక్షం మర్రి చెట్టు వద్ద పూజలు చేసుకునేందుకు వీలుగా పరిసరాలు శుభ్రం చేయించి, ఎర్ర మొరం పోయించినందుకు గాను గ్రామ మహిళలు చట్ల ఉమేష్ ను శాలువా కప్పి సన్మానించారు. గ్రామంలో నెలకొన్న సమస్య తన దృష్టి కి వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నందుకు ఆయనను అభినందించారు. అనంతరం మహిళలు వట సావిత్రి వ్రతాన్ని పురస్కరించుకొని వటవృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు సురేష్ వైద్య, పాలిక్ చంద్రమోహన్, సిహెచ్.బ్రహ్మానందం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోండి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, అటవీ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గిరిజన, అటవీ ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన కోసం శాఖలు అటవీశాఖకు ప్రపోజల్స్ పంపించాలని సూచించారు. అభివృద్ధి పనులకు అటవీశాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాల్సిన అవసరం ఉందని, ప్రతి శాఖ పరస్పర సమన్వయంతో కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. విద్యుత్ లైన్‌ల ఏర్పాటుకు పరివేష్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మార్గదర్శకాలను ఇతర శాఖలకు అటవీశాఖ వేగంగా పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అటవీ అధికారి నాగిని భాను, ఆర్డీఓ రత్నాకళ్యాణి, సంబంధిత శాఖల ఇంజినీరింగ్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి కురిసినబారి వర్షం

- సహాయక చర్యల్లో పాల్గొన్న పోలీసులు - పరిస్థితుల్ని సమీక్షించిన ఎస్పీ జానకి షర్మిల




**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (ప్రజాజ్యోతి) :** సోమవారం రాత్రి భారీ వర్షంఈదురు గాలులతో నిర్మల్ పట్టణాన్ని వణికించిన భారీ వర్షానికి బ్రహ్మపురి, షేక్సాపేట్ కాలనీల్లో పెద్దపెద్ద చెట్లు విరిగి రోడ్డు మీద అడ్డంగా పడిపోవడంతొ ఆటోలు లారీలు ఇతర వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ పరిస్థితిని గమనించిన జిల్లా ఎస్పీ శ్రీమతి జి.జానకి షర్మిల తక్షణమే స్పందించి, నిర్మల్ జిల్లా ప్రత్యేక మహిళా బృందమైన శివంగి టీమ్ ను రంగంలోకి దింపారు. శివంగి బృందం వెంటనే స్పందించి అక్కడికి చేరుకుని అక్కడున్న పరిస్థితులను చక్క దిద్ది, రోడ్డు కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి, అక్కడ ఇబ్బంది పడిన వృద్ధులకు, ప్రజలకు సహాయం అందించారు. ఈ సహాయక చర్యల్లో రోడ్డుకు అడ్డంగా ఉన్న వాటిని తొలగింపు కార్యక్రమం లో నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ అడ్మిన్ రామ్ నిరంజన్ రావ్,ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్సై రాజశేఖర్ లు12 మంది శివంగి మహిళా బృందం పాల్గొన్నారు. పూర్తిగా విరిగిన చెట్లను కొమ్మలను తొలగించి రహదారుల్ని యధావిదంగా వాహనం వాహనాలు నడిచేటట్లు చేశారు.

## ఫైర్ ఎక్సటింగుషేర్ పైన అవగాహన సదస్సు నిర్వహించాలి

- ఫైర్ సెక్యూరిటీ లేని షాపులపై పాఠశాలలపై ఇండస్ట్రీస్ షాపింగ్ కాంప్లెక్స్ లపై చర్యలు తీసుకోవాలి - ఫైర్ స్టేషన్ అధికారికి వినతి



**కొమురంభీం జిల్లా ప్రతి నిధి జూన్ 10 ప్రజాజ్యోతి :** కుమురం భీం జిల్లా ఆసిఫా బాద్ డివిజన్ పరిధిలో వివిధ షాపులు ప్రవేట్ పాఠశాలలు ఇండస్ట్రీస్ పెట్రోల్ బంక్ షాపింగ్ కాంప్లెక్స్ లలో ఫైర్ సెక్యూరిటీ ఎక్సటింగుషేర్ లేవు వాటి పైన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి షాపులలో ఫైర్ ఎక్సటింగుషేర్ ఉండేవిధంగా చూడాలని లేదంటే అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది తద్వారా షాపులకు ఇతరులకు నష్టం జరుగుతుంది ప్రతిచోట ఫైర్ ఎక్సటింగుషేర్ ఉండేలా చూడాలని ఆసిఫాబాద్ డివిజన్ ఫైర్ స్టేషన్ అధికారి కార్తీక్‌కి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం కార్య క్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టీకనంద్ గొడిసెల కార్తీక్ ఉన్నారు.

## బావాపూర్(ఆర్)ఖానాపూర్లలో రెవెన్యూ సదస్సులు




**ఖానాపూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు ఖానాపూర్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ ఆవరణలో మండలంలోని బావాపూర్ (ఆర్ )గ్రామాల్లో మంగళవారం రైతు సదస్సులు నిర్వహించారు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించిన సదస్సులో రైతులు పాల్గొని తమ భూమి పట్టాలకు సంబంధించిన వివిధ రకాల సమస్యల్ని దరఖాస్తు రూపంలో అందించారు ఖానాపూర్ పట్టణంలో 29 దరఖాస్తులు రాగా బావా పూర్ (ఆర్)లో 16 దరఖాస్తులు వచ్చాయని తాసిల్దార్ సుజాత పట్టణ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నగేష్ లు తెలిపారు రెవెన్యూ సదస్సులు ఈనెల 17 వరకు నిర్వహిస్తామని ఆయా గ్రామాల్లో జరిగే సదస్సులకు రైతులు పాల్గొని తమ సమస్యల్ని తెలపాలని కోరారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి రెవిన్యూ సదస్సులలో దరఖాస్తులో గైకొంటున్న అధికారులు

- కొనసాగుతున్న భూబారతి రెవిన్యూ సదస్సు




**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి 10 :** బజార్ హత్నూర్ మండలంలోని రాంపూర్, బుతాయి (బి) గ్రామాలలో మంగళవారం రోజు కొనసాగాయి. భూ భారతి రెవిన్యూ సదస్సులో ఈ మేరకు దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్ అధికారులు తెలిపారు. భూతాయి (బి)లో 23, రాంపూర్‌లో (22) మంది దరఖాస్తు లను భూ భారతి సదస్సులో విజ్ఞాపనలు వచ్చాయని రెవిన్యూ అధికారులు పేర్కొన్నారు.భూ భారతిలో భూముల సమస్యలకు సంబందించిన చిన్న చిన్న సవరణలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ కె.శ్యామ్ సుందర్, డిటీ పవార్ హీరాలాల్, ఆర్ఐలు నూర్ సింగ్, మహేందర్లు, కార్యాలయ అధికారులు సాగర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరేష్, రమేష్, గౌతమ్, వికాస్, ఆశతాయి, పంచాయతీ కార్యదర్శిలు శంకర్, రెడ్యానాయక్‌లు పలువురు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలన్ని పరిశుభ్రంగా చేయాలి

ఎంపీడీవో సునీత వెల్లడి




**ఖానాపూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి) :** పాఠశాలలు పునర్ ప్రారంభం అవుతున్నందున పాఠశాల భవనాలు తరగతి గదులు ప్లే గ్రౌండ్స్ టాయిలెట్స్ తదితర శుభ్రపరచాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు ఖానాపూర్ ఎంపీడీవో సునీత తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని భాదనకుర్తి మస్కాపూర్ గోసం పల్లి పాఠశాలల్ని ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ రావు స్వయంగా పర్యవేక్షించి పరిశీలించారు పరిసరాల్ని పరిశుభ్రంగా చేయించారు గురువారం 12 నుండి ప్రారంభం కానున్న పాఠశాలలను పంచాయతీ కార్య దర్శులతో పాటు పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు పర్యవేక్షించాలన్నారు రానున్న వర్షాకాలంలో శిథిలమైన తరతి గదల్ని వాడరాదని వాటిని మరమ్మతులు చేయించాలని కోరారు అదేవిధంగా పంచాయతీ భవనాలు పార్కులు నర్సరీలు వాటర్ ట్యాంకులను కూడా శుభ్రం చేయాలని రత్నాకర్ రావు ఆదేశించారు.

## ప్రజల చెంతకు న్యాయం

- నిర్మల్ జిల్లాలో కారులోనే దివ్యంగురాలి వాంగ్మూలం నమోదు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశానుసారం, జిల్లా జడ్జి శ్రీవాణి మార్గదర్శనంలో పోలీస్ న్యాయవ్యవస్థ విభాగాలు ప్రజలకు చేరువయ్యేలా సేవలందిస్తున్నా తినడానికి ఈ సంఘటన నిదర్శనం మంగళవారం నిర్మల్ జిల్లా లక్ష్మణచందా పోలీస్ స్టేషన్ పోలీసుల అభ్యర్థన మేరకు, ప్రిన్సిపల్ జ్యూడిషరీ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. రవీందర్ ఏపీపీ దేవేందర్ ఆధ్వర్యంలో ఒక వినూత్న కార్యక్రమం జరిగింది. లక్ష్మణచందాకు సంబంధించిన ఒక క్రిమినల్ కేసులో సాక్షి అయిన సాధు ఇందిరమ్మ అనే దివ్యాంగురాలు కారులోంచి కిందికి దిగడానికి ఇబ్బంది పడటంతో, మెజిస్ట్రేట్ ఏపీపీ న్యాయవాదులు కలిసి ఆమె(సాక్షి )కారు వద్దకే వచ్చి, కారులోనే ఆమెను కూర్చుండబెట్టి సాక్షి యొక్క వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.

# గోపాల దిన్నెలో నీళ్ల కష్టాలు తీరేది ఎప్పుడు

- ఎంతమంది ఎమ్మెల్యేలు, కలెక్టర్లు
సర్పంచులు మారిన మా గ్రామ సమస్యను తీర్చలేక పోతున్నారు
- మా గ్రామ సెక్రెటరీ అసలే పట్టించుకోవడం లేదు
- సెక్రెటరీ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఫలితం లేదు అంటున్న గ్రామ ప్రజలు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) జూన్ 10:** అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాలదిన్నె గ్రామంలో 780 ఓటింగ్ ఉన్న గ్రామం ఆ చిన్న గ్రామం అయినప్పటికీ కొన్ని ఏళ్ల నుంచి నీల సమస్య ఉంది అయితే ఎంత మంది ఎమ్మెల్యేలు,కలెక్టర్లు, సర్పంచులు మారినప్పటికీ మా గ్రామ సమస్యను ఎవరు తీర్చలేక పోతున్నారు. ఇప్పుడున్న గ్రామ సెక్రెటరీ పై కలెక్టర్ కి మే 5 తేదీన మా గ్రామానికి భూభారతి కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు ఫిర్యాదు చేయడం జరిగింది. ఎందుకంటే గ్రామ సెక్రెటరీ నీళ్ల విషయంలో అసలే పట్టించుకోవడం లేదు గ్రామంలో పనిచేయడం లేదు నీళ్ల గురించి అడిగితే అసలే సమాధానం చెప్పాడు వస్తవి అంటాడు,ఏ గ్రామంలో అయితే నీళ్లు సమస్య ఉందో సమస్యను తీర్చాలని పై అధికారులు సెక్రెటరీ కి చెబితే దాని విషయంలో ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మరొక్కసారి కలెక్టర్ కి విన్నపిస్తూ ఉన్నారు.మా గ్రామ నీటి సమస్యను తీర్చండి అంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# రైతుల సమస్యలు పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులు



**దేవరకద్ర జూన్ 10 ప్రజా జ్యోతి** రైతుల సమస్యలు పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజాపాలన ప్రభుత్వము గ్రామాలలో భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని స్థానిక తహసిల్దార్ కృష్ణయ్య, ఉప తాహసిల్దార్ దీపిక అన్నారు. మండల పరిధిలోని గుడిబండ, బస్వాపురం, గ్రామాలలో మంగళవారం అధికారులు భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతులు కూడా భూములకు సంబంధించి అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వము భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ కృష్ణయ్య, ఉప తాహసిల్దార్ దీపిక, ఆర్ ఐ శరత్ నాయక్,ఎన్నికల అధికారి స్వప్న శ్రీనివాస్ రెడ్డి రామాంజనేయులు భక్తరాజు నరేష్ సత్యం రామకృష్ణారెడ్డి శీను రెవెన్యూ సిబ్బంది వారు రైతులు నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత







**దేవరకద్ర జూన్ 10 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో మంగళవారం కొంతమంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. పంపిణీ చేసిన చే క్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు రఘువర్మ, బాలస్వామి, అర్జున్ చారి, చెన్నప్ప వినాయతు అలీ, రామస్వామి, నరేష్, కుత్బు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలోని ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి: ఎంఈవో సురేష్



**మల్దకల్ జూన్10(ప్రజాజ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాధికారి సూచనల మేరకు విద్యార్థుల నమోదు కమిటీ సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి.సురేష్ మాట్లాడుతూ, గ్రామంలోని 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయ్యేలా చూడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలను, సదుపాయాలను, ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పథకాలను(ఉచిత భోజనం, ఉచిత విద్య,ఉచిత బట్టలు,ఉచిత పాఠ్యపుస్తకాలు మొదలగునవి) తల్లిదండ్రులకు చేరవేయాలని సూచించారు.ఇట్టి సమావేశానికి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ గౌడ్, పంచాయతీ సెక్రటరీ తిరుమలేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుజాత,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రిజ్వాన, రజిత,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, భాస్కర్,బలరాం,జాకీర్ హుస్సేన్, శుభ,జరీనా బేగం,లక్ష్మి,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి




**దేవరకద్ర జూన్ 10 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజాపాలన ప్రభుత్వము నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సుందర్ రాజు, కోరారు. కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో మంగళవారము అధికారులు భూ భారతి పై రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. రైతులకు సంబంధించి భూములపై ఏవైనా సందేహాలు ఉంటే అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని ఆయన కోరారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వము భూభారతి చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది అని టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప తాహసిల్దార్ ఆంజనేయులు, నాయకులు రైతులు రెవెన్యూ సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దాపూర్‌లో బడిబాట

- ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య
- హెచ్ ఎమ్ రాజశేఖర్ రెడ్డి



**నాగర్ కర్నూల్, జూన్ 10 (ప్రజాజ్యోతి)** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులపై పూర్తి నమ్మకం ఉంచి మీ పిల్లల భవిష్యత్తు కొరకు వారి యొక్క ప్రగతిని మెరుగుపరచుటలో ఉపాధ్యాయుల కృషి ఎల్లప్పుడూ ఉంటుందని,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల పిల్లలకు దృష్టిలో పెట్టుకొని పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజన అందించడమే కాక పాఠశాలలో మౌళిక సదుపాయలను కల్పిస్తుందనీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందన్నారు. బడిబాట కార్యక్రమంలో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి బడిఈడు పిల్లలసర్వే నిర్వహించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించి మీ పిల్లలకు చదువు చెప్పే బాధ్యత తమదని ప్రభుత్వ పాఠశాలకు పిల్లలు పంపించి, ప్రైయివేట్ పాఠశాలల్లో ఇచ్చే వేలాది రూపాయలు ఫీజులు అదా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, నాగమణి, నాగరాజు, నారాయణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శివాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే చే భూమి పూజ

**దేవరకద్ర జూన్ 10 ప్రజా జ్యోతి** కౌకుంట్ల మండల కేంద్రంలో బుధవారము శివాలయ నిర్మాణం పనుల కోసం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేయడం జరుగుతుందని మండల



పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లద్దదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరుగు తుందని అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేస్తారని ఆయన చెప్పారు. అదేవిధంగా మైనార్టీ కార్పొరేషన్ నుంచి మంజూరు అయిన కుట్టుమిషన్లను ఎమ్మెల్యే పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# భారతదేశంలోని అత్యంత పవిత్రమైన ఐదవ శక్తిపీఠం శ్రీ జోగులాంబ అమ్మవారు

- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**గద్వాల జూన్10(ప్రజాజ్యోతి ప్రతినిధి):** శ్రీ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు తొలగి,సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రభుత్వానికి శక్తి,సామర్థ్యం కలగాలని ప్రార్థించిన్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,కుశ్రం నీలా దేవి,రాంబాబు నాయక్, రెణికుంట్ల ప్రవీణ్ లతో కలిసి అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ కూడా నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ,భారతదేశంలోని అత్యంత పవిత్రమైన ఐదవ శక్తిపీఠంగా ప్రసిద్ధి చెందిన శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించికున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమై,అందరూ సుఖసంతోషాలతో జీవించాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేవిధంగా అనుకూల పరిస్థితులు ఏర్పడాలని,అన్ని సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు సమర్థంగా చేరేలా ప్రభుత్వం ధృడనిశ్చయంతో ముందుకెళ్లాలని తల్లిని ప్రార్థించామని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు,డిఎస్పీ మొగలయ్య,ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు,ఈ.ఓ పురేందర్, అలంపూర్ తహసీల్దార్ మంజుల,స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర రైల్వే స్టేషన్ బీసీ కాలనీ మూడుముక్కలు

- మూడు వార్డులు వద్దు.. ఒకే వార్డు ముద్దు.. - సమస్య పరిష్కరించుకుంటే నిరాహార దీక్షకు సిద్ధం..



**దేవరకద్ర జూన్ 10 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో రైల్వే స్టేషన్ బి సి కాలనీలో అధికారులు నాయకులు కలిసి మూడు వార్డులుగా విభజించి మూడుముక్కలు చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనివలన తమకు అనేక సమస్యలు ఎదురవుతాయని అందుకు అధికారులు మూడు వార్డులుగా కాకుండా ఒకే వార్డ్ గా ఉండాలని ప్రజలు మంగళవారము మున్సిపల్ కార్యాలయంలో అధికారి సీత నాయక్ కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. దేవరకద్ర మున్సిపాలిటీలో రైల్వే స్టేషన్ బీసీ కాలనీలో మొత్తం 500 ఓటర్లు ఉన్నారు. ఆ కాలనీ అధికారులు నాయకులు కలిసి మూడు వార్డులుగా విభజించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని దానిని వెంటనే రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రైల్వే స్టేషన్ బీసీ కాలనీలో మొత్తం 500 ఓటర్లు కలరు.మాకు అనుకూలంగా నూతనంగా మున్సిపాలిటీలో విలీనమైన చౌదర్పల్లి గ్రామ కలదు. చౌదర్పల్లి గ్రామం నందు 340 ఓటర్లు కలరు. కనుక మా యొక్క రైల్వే స్టేషన్ బీసీ కాలనీ మాకు అనుకూలంగా అతి సమీపంలో ఉన్న చౌదర్పల్లి రెండింటిని విలీనం చేసి ఒకే వార్డుగా గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీ వార్డుల విభజనలో రైల్వే స్టేషన్ బీసీ కాలనీ లో 500 ఓటర్లు ఉన్న దానిని మూడు వార్డులుగా విభజించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దానిని రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మా బిసి కాలనీలో నుండి 134 ఓట్లను రెండవ వార్డులో విలీనం చేశారు.11వ వార్డులకు 220 ఓట్లను విలీనం చేసినారు.13వ వార్డులోకి 173 ఓట్లను విలీనం చేయడం జరిగింది. ఇలా జరిగితే మా వార్డు సమస్యలు చర్చించడానికి ముగ్గురు కౌన్సిలర్లను సంప్రదించవలసి వస్తుందని మాకు అభివృద్ధి జరగదని అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు అంటున్నారు. అధికారులు నాయకులు స్పందించి రైల్వే స్టేషన్ బీసీ కాలనీ మరియు చౌదర్పల్లి గ్రామానికి ఈ రెండింటిని విలినం చేసి ఒకే వార్డుగా అనగా రెండవ వార్డ్ గా ఏర్పాటుచేసి మా వార్డు అభివృద్ధికి సహకరించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.ఈ సమస్యను పరిష్కారం చేయకుంటే మున్సిపల్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధం ఉంటామని ప్రజలు తెలిపారు.

# ప్రైవేటు విద్యా సంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ శూన్యం

- ప్రైవేటు విద్యాసంస్థల్లో 25% పేద విద్యార్థులకు (సీట్లు) ఉచిత అందించాలి
- పి వై ఎల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి దానయ్య, హరీష్ కుమార్



**జూన్ 10 గద్వాల(ప్రజా జ్యోతి)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ విద్యా సంవత్సరం పునర్ ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ ముగించుకున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు నిద్ర పోతున్నారని అని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్య వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను, మరియు విద్యార్థులు విద్యార్థులు చదివే పుస్తకాల విషయం లో తలకి మించిన బారాం గా అధిక పిజులు గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# ఎస్సీ లా గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్ జూన్ 10 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధి లో షెడ్యూల్డ్ కులాల న్యాయ శాస్త్ర పట్టభద్రుల నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం లో న్యాయ పరిపాలన లో శిక్షణ పొందేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కె.సుదర్శన్ ఒక ప్రకటన లో తెలిపారు. శిక్షణ సమయం లో ప్రతి నెల 3 వేల రూ ల చొప్పున మూడు సంవత్సరాల పాటు ఉపకార వేతనము, పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలు కు మొదటి ఏడాది రూ.50 వేల రూ.లు చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు (8) సీట్లు కేటాయించినట్లు, దరఖాస్తుదారుల తల్లి తండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలని, అర్హత ఉన్న అభ్యర్థులు జూన్ 11 నుండి జులై 31 లోపు EPASS https://telanganaepass.cgg.gov.in దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయము, మహబూబ్ నగర్ నందు సంప్రదించ వచ్చని ఆయన ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చిత్రపటానికి క్షీరాభిషేకం





- అర్చకులకు సంక్షేమ నిధి ట్రస్ట్‌లో ప్రత్యేక పథకాలు
- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన దూప దీప నైవేద్య అర్చకులు
- మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి జూన్ 10 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం ధూపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ. మంగళవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆఫీస్ నందు ధూప దీప నైవేద్య అర్చకులకు సంక్షేమ పథకాలను అర్చక ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్ లో పథకాలు ప్రవేశ పెట్టారు అందులో దూప దీప నైవేద్య అర్చకులకు 20 సంవత్సరాలు పైన సర్వీస్ చేసి ఉంటే మరణాంతరం 4,00,000 లక్షల రూ,, 15 నుండి 20 సంవత్సరాలు మధ్య సర్వీస్ చేసి ఉంటే 3,00,000 రూ,,10 నుండి 15 సంవత్సరములు సర్వీస్ చేసి ఉంటే 2,00,000 లక్షల రూ,, పది సంవత్సరములు లోపల సర్వీస్ చేసి ఉంటే 1,00,000 లక్ష రూపాయల వరకు గ్రాంట్ క్రింద ఇవ్వబడును, అలాగే మెడికల్ రియం బర్స్మెంట్ గ్రాంట్ 2,00,000 లక్షల రూ,, వివాహాలకు గ్రాంట్ 1,01,116 రూ, ఉపనయనములకు 50,000 వేలు రూ,ఇంటి నిర్మాణం కోసం గ్రాంట్ 50,000 రూ, ఇల్లు మరమ్మత్తు కొరకు 30,000 రూ,, ఉన్నత చదువుల కొరకు 35,000 రూ,, విధులు నిర్వహించలేని వికలాంగులైన అర్చకుల కొరకు కనీసం 5 నుండి 10 సంవత్సరాల సేవ చేసి ఉంటే 1,00,000 లక్ష రూ,, 10 సంవత్సరముల పైన సర్వీస్ చేసిన వారికి 2,00,000 లక్షలు, రూపాయలు ప్రత్యేక గ్రాండ్ సౌకర్యము కల్పిం చడం జరిగినది ఈ యొక్క సంక్షేమ పథకములను అందించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ వారి చిత్ర ్పటాలకు క్షీరాభిషేకం అలాగే వేద ఆశీర్వచనాలు అం దించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంనకు ధూప దీప నైవేద్య సంఘం హనుమకొండ జిల్లా నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దూప దీప నైవేద్య సంఘం అర్చకులు అర్చక జేఏసి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడి తల్లి వడి లాంటిది... ప్రైవేట్ బడి డబ్బా పాల వంటిది..



- తల్లిదండ్రులారా! ఆలోచించండి! ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి!
- తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇవ్వదగిన యోగ్యమైన బహుమతి విద్య మాత్రమే!
- మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత మేము స్వీకరిస్తాము.
- మీరు చేయవలసిందల్లా మన ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించడం మాత్రమే.
- వారి ఆశలకు తగ్గట్లుగా విద్యార్థులను తీర్చే బాధ్యతను మా ఉపాధ్యాయ బృందం తీసుకుంటుంది
- స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి



**పర్వతగిరి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి, పీఎం శ్రీ మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రాథమిక పాఠశాల పర్వతగిరి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోతు శంకర్ నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే బాధ్యతను గ్రామంలోని మహిళా సమాఖ్య, డ్వాక్రా గ్రూపులు, అంగన్వాడి, యువజన సంఘాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి నెల జరిగే సమావేశాలలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై చర్చించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి పేద ప్రజల కోసం ప్రభుత్వ బడులలో (ఐ ఎఫ్ పి బి)ల ద్వారా నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని దానికోసం ఈ మధ్యన ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగిందని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచాలని వారి ఆశలకు తగ్గట్లుగా విద్యార్థులను తీర్చే బాధ్యతను మా ఉపాధ్యాయ బృందం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి, కస్తూరి గాంధీ బాలిక విద్యా లయం స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు ప్రవేశం పొందడానికి సమాజం లోని మేధావులు సహకరించాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ...

**ప్రభుత్వ పాఠశాల మౌళిక వసతులు....:** 1)విశాలమైన అధునాతనమైన భవన సముదాయము. 2)విశాలమైన తరగతి గదులు ఆహ్లాదకరమైన వాతావరణం. 3)విద్యార్థులకు అధునాతనమైన డెస్కు (బెంచీలు). 4)ప్రతి తరగతి గదిలో గ్రీన్ బోర్డ్స్. 5)ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు. 6)మినరల్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్. 7)నూతన ప్రహరి గోడ, గేట్ సౌకర్యం. 8)బాల, బాలికలకు వేరువేరు టాయిలెట్స్. 9)విశాలమైన ఆటస్థలం. 10)హ్యాండ్ వాష్ సౌకర్యం. 11) ఓపెన్ జిమ్

**ప్రభుత్వ పాఠశాల బోధనా ప్రత్యేకతలు....:** ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్య. ఉన్నత విద్యార్హతలు, అపార అనుభవం, సుశిక్షితులైన ఉపాధ్యాయ బృందం. విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ, నిరంతర పర్యవేక్షణ. ప్రతి విద్యార్థికి డైరీ నిర్వహణ. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ. రైమ్స్, నీతికథలు, స్పోకెన్ ఇంగ్లీష్. స్టడీ అవర్స్ నిర్వహణ. (పాఠశాల సమయం తర్వాత 4:15 సాయంత్రం నుండి 5:00 వరకు) నవోదయ, గురుకుల పరీక్షలకు ప్రత్యేక శిక్షణ. నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) ప్రతి నెల మూడవ శనివారం పేరెంట్ టీచర్స్ మీటింగ్. గ్రంథాలయ సౌకర్యం. డిజి క్లాసెస్.

**ప్రభుత్వం అందించే ప్రత్యేక సౌకర్యాలు....:** 1)రెండు జతల యూనిఫామ్స్ (ఏకరూప దుస్తులు). 2) ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్కుబుక్స్. 3) బాల బాలికలకు ఉచిత రవాణా సౌకర్యం.

**పాఠశాల ప్రత్యేక కార్యక్రమాలు....:** 1)జాతీయ పండుగల నిర్వహణ. 2) స్వయం పరిపాలనా దినోత్సవం. ఉపాధ్యాయ దినోత్సవం. 3) ప్రతి శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు, సహపాఠ్య కార్యక్రమాలు. 4) దాతల సహకారంతో, బ్యాగ్స్, టై, బెల్టులు. 5) బాల సభ నిర్వహణ (ప్రతి 4వ శనివారం) స్పీచ్, క్విజ్. 6) గ్రామస్థుల సహకారంతో పాఠశాల అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నది. 7) కాంప్లెక్స్, మండల స్థాయిలో మేళాలలో అత్యధిక బహుమతులు పొందిన పాఠశాల.

**విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు....:** 1)బాలల సంఘాల ఏర్పాటు 2) విద్యార్థులకు పొదుపు అలవాటు చేయుటకు కిడ్డీ బ్యాంక్స్ ఏర్పాటు 3) మ్యాథ్స్ లాంగ్వేజ్ క్లబ్ ఏర్పాటు

**నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)....:** 1) బేస్ లైన్ టెస్ట్. 2) మిడ్ లైన్ టెస్ట్, ఎండ్ లైన్ టెస్ట్. 3) ఫార్మటివ్ అస్సెస్మెంట్ - ఎఫ్ ఏ-1, ఎఫ్ ఏ -2, ఎఫ్ ఏ - 3,ఎఫ్ ఏ-4. 4) సమ్మటివ్ అస్సెస్మెంట్ -1, ఎస్ ఎ -2. 5) స్లిప్ టెస్ట్. 6) ప్రోగ్రెస్ కార్డ్స్.

**మా పాఠశాల విద్యార్థులకు పౌష్ఠికాహారం....:** 1) వారానికి మూడు రోజులు కోడిగుడ్లు (సోమ, బుధ, శుక్ర). 2)మూడు రోజులు రాగి జావ (మంగళ, గురు,శని).

**మెను ప్రకారం మధ్యాహ్న భోజనం....:**

1)సోమవారం : కోడిగుడ్డు, కిచిడి, మిక్స్ వెజిటబుల్ కర్రీ. 2) మంగళవారం : రాగిజావ, సాంబార్, మిక్స్ వెజిటబుల్కర్రీ. 3) బుధవారం : కోడిగుడ్డు, ఆకుకూర పప్పు, మిక్స్ వెజిటబుల్ కర్రీ. 4) గురువారం : రాగిజావ, వెజిటెబుల్ బిర్యాని, మిక్స్ వెజిటబుల్ కర్రీ. 5) శుక్రవారం : కోడిగుడ్డు, సాంబార్, మిక్స్ వెజిటబుల్ కర్రీ.

6) శనివారం : రాగిజావ, ఆకుకూర పప్పు, మిక్స్ వెజిటబుల్ కర్రీ మిక్స్ వెజిటబుల్ కర్రీ అన్ని రోజులలో ఉంటుంది.

**మా పాఠశాలలో 25 సంవత్సరాల అనుభవజ్ఞులై ఉపాధ్యాయులచే బోధన.... :** 1. కె. లతా దేవి (బిఎస్సి, బీఈడీ) 2. కె. సుభాషిని (ఎంఏ, బీఈడీ) 3. ఎం. రామస్వామి (బిఎస్సి, బీఈడీ) 4. బి. నవీన్ కుమార్ (ఎంఎస్సీ, మ్యాస్, బీఈడీ) 5. పి. ప్రసాద్ (ఎంఎస్సీ, మ్యాస్, బీఈడీ) 6. జి. కృష్ణ (ఎంఎస్సీ, మ్యాథ్స్, బీఈడీ) 7. బి వంశీకృష్ణ ఆఫీస్ సబార్డినేట్ ఈ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధిస్తామన్నారు. తమ పిల్లలకు ఇవ్వదగిన యోగ్యమైన బహుమతి విద్య మాత్రమే ! మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత మేము స్వీకరిస్తాము. మీరు చేయవలసిందల్లా మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం మాత్రమే అని తల్లిదండ్రులకు గ్రామస్తులకు వివరించారు.

**బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వీరన్న మాట్లాడుతూ.... :** ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన గదులు, నిరంతర పర్యవేక్షణ. ప్రతి విద్యార్థికి నెలకు మెస్ చార్జీల క్రింద 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు రూ 1330/-లు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు రూ 1540/- ల చొప్పున ఖర్చు చేయబడును.

వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారము శుచి, రుచికరమైన భోజనము అందించబడును. పాలతో రాగి మాల్ట్, గ్రుడ్డు, పండ్లు, స్నాక్స్, కూరగాయలు, పప్పు, సాంబర్, ప్రతి ఆదివారము కోడి కూర(చికెన్), మటన్ కూరతో బాగార రైస్. 10వ తరగతి ప్రతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ఇవ్వబడును. ట్యూటర్స్ చేత హిందీ, ఇంగ్లీష్, గణితము, సైన్స్ విషయంల నందు ట్యూషన్ చెప్పించబడును. వసతి గృహ సంక్షేమాధికారి పర్యవేక్షణలో అన్నీ తరగతులకు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించబడును. ప్రతి విద్యార్థిని/విద్యార్థులకు తరగతుల వారిగా ఉచితముగా నోట్ బుక్స్, 4 జతల బట్టలు, బెడ్ షీట్స్, కార్పెట్స్ ఇవ్వబడును. పాఠశాలలో ఉచితముగా పాఠ్య పుస్తకములు (ఇంగ్లీష్ / తెలుగు మీడియం) అందజేయబడును. ప్రతి విద్యార్థినికి 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు సబ్బుల బిల్లు నెలకు రూ 175/- చొప్పున, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు రూ 275/-ల చొప్పున చెల్లించబడును. విద్యార్థులకు సబ్బులు ,క్షవర ఖర్చులకు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు నెలకు రూ. 150/- చొప్పున ,8వ తరగతి నుండి 10వ తరగతి వరకు 200/-ల చొప్పున చెల్లించబడును. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత చదువులకై కళాశాల వసతి గృహములలో ప్రవేశము కల్పించబడును. ప్రతి విద్యార్థిని/విద్యార్థులకు ప్లేట్, గ్లాసు ,ట్రంక్ బాక్సు ఇవ్వబడును. వసతి గృహములలో యోగా, కరాటే, ఆటలు ,సాంస్కృతిక పోటీలు నిర్వహించబడును కావున హాస్టల్ సౌకర్యాన్ని కూడా విద్యార్థులు వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సమాఖ్య సిసి కాంతయ్య గారు, సి ఎ లు నర్మద, ఉమా, ప్రవంతి, డ్వాక్రా గ్రూపు మహిళలు, అంగన్వాడి సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు




**రాయపర్తి, జూన్ 10, ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా 'రాయపర్తి' మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, మండల పార్టీ నాయకులు ఎండీ అక్బర్, పెండ్లి సుధాకర్ రెడ్డి, ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్ల స్వామి, ఉబ్బని సింహాద్రి, ఉబ్బని కిషోర్, ఉబ్బని మధు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మహర్షిని నీ ఆశీర్వదించి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి

**రాయపర్తి, జూన్ 10, ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం శివరామాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేడుపాక రవి కూతురు మహర్షిణి నూతన వస్త్ర ఫలా పుష్పలంకరణ కార్యక్రమం లో చిన్నారికి ఆశీర్వదించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చెడుపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ సెల్ మండలాధ్యక్షునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**హసన్ పర్తి, జూన్-10(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రామంచ దయాకర్ జన్మదినం సందర్భంగాఎమ్మెల్యే నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి. బ్లాక్ మరియు ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టే శ్రీనివాస్ రెడ్డి, గడ్డం శివరాం, బుచ్చిరెడ్డి, ప్రసాద్, పోలేపాక అశోక్, ఐలయ్య, సంతోష్, చిర్ర రాము తదితరులు పాల్గొన్నారు.



# వెలోసిటీ జూనియర్ కళాశాలను ప్రారంభించిన కార్పొరేటర్



**హసన్ పర్తి, జూన్-10(ప్రజాజ్యోతి) :** గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 56వ డివిజన్ కాంతయ్యనగర్, గోపాలపూర్ గ్రామపంచాయతీ ఎదురుగా నూతన వెలోసిటి జూనియర్ కళాశాలను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్,ప్రొఫెసర్ వెంకట్ నారాయణ. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునిల్ మాట్లాడుతూ కాలేజ్ యాజమాన్యం కరస్పాండెంట్ అండ్ చైర్మన్, డైరెక్టర్స్ అధ్యాపకులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు సమీప జిల్లా విద్యార్థులు విద్యను అభ్యసించుటకు ఐఐటీ, నీట్,ఎంసెట్ వంటి ప్రతిష్టాత్మక ఎంట్రన్స్ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించుటకు ఈ కళాశాల దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కందుకూరి పూర్ణచందర్, లీగల్ సెల్ కన్వీనర్ కందుకూరి రజినీకాంత్, గీతా కార్మిక విభాగం చేర్మెన్ బొమ్మ చంద్రమౌళి గౌడ్, పంచాయతీరాజ్ రిటైర్డ్ ఏఈ పులి ప్రభాకర్,సాంబయ్య నాయక్, కందుకూరి మహేందర్,ఇమ్మడి రాజేంద్ర ప్రసాద్, పులి రాజేష్, పి. సతీష్, శ్రీకాంత్, రాజ్ కుమార్ కందుకూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- 25 ఏళ్ల తర్వాత కలిసిన ప్రజ్ఞా స్కూల్ విద్యార్థులు



**మరిపెడ, జూన్ 10 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ప్రజ్ఞా ఉన్నత పాఠశాలకు చెందిన 1998-1999 సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఒకరిని మరొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని..చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం నాడు విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా పాఠశాల ప్రాంగణంలోకి రాగానే ఒక్కసారిగా తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఉదయం నుంచి సాయంకాలం వరకు ఉల్లాసంగా గడిపిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బరువెక్కిన హృదయాలతో తమ గమ్యస్థానాలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లు ఉపేందర్ రెడ్డి,రమా టీచర్, సరస్వతి,రామచంద్రయ్య,రేపాల యాదయ్య,కుడితి ఉపేందర్ రెడ్డి, నాగార్జున,జానకి రాములు,పూర్వ విద్యార్థులు,ఆర్గనైజేషన్ టీం బుర్లె శివప్రసాద్,రాంపల్లి సురేష్ బాబు, ముదిరెడ్డి అనిత,సంతోష్,బుద్ధ శ్రీకాంత్, గుగులోత్ వీరన్న,స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పోరెడ్డి లక్ష్మి



**రఘునాథపల్లి, జూన్ 10( ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశము నకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందించడము జరిగినది జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా రఘునాథ పల్లి మండలానికి చెందిన పోరెడ్డి లక్ష్మి నీ నియమించడం జరిగింది. నన్ను నియమించుటకు తోడ్పడిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా మరియు. డాక్టర్ కడియం కావ్య మరియు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, జాతీయ మహిళా అధ్యక్షురాలు అలకాలంబకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను నాపైన నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల మధ్యకు తీసుకువెళ్లి సరియైన లబ్ధిదారుల కు అందే విధంగా శ్రమ పడుతుందని నమ్మకముతో ఈ పదవిని నాకు ఇచ్చినటువంటి వారికి కృతజ్ఞత వందనాలు తెలియజేస్తున్నాను ఇట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మహిళా కాంగ్రెస్ జనగామ జిల్లా.

# రైతులందరికీ రాయితిపై విత్తనాలు సరఫరా చేయాలి

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ డిమాండ్

**వెంకటాపురం జూన్ 10 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం రైతుసంఘం మండల జనరల్ బాడీ సమావేశం తోట నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ హాజరై మాట్లాడుతూ.. రైతులందరికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీపై పత్తి, వరి,మిర్చి,అపరాల విత్తనాలు ఇవ్వాలని అన్నారు. పంటలు నష్టపోయిన రైతులందర్నీ ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులందరికీ సకాలంలో రైతు రుణాలు మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా మండలంలో ఉన్న ఎరువులు పురుగు మందుల దుకాణాలలో నకిలీ విత్తనాలు అమ్మకుండా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు తనిఖీలు చేసి రైతులని ఆదుకోవాలని అన్నారు. అనంతరం రైతు సంఘం నూతన మండల కమిటీనీ ఎన్నుకోవటం జరిగింది. అధ్యక్షులుగా తోట నాగేశ్వరావు, కార్యదర్శిగా కంటెం సత్యం, ఉపాధ్యక్షులుగా అంతటి కుమార్, సహాయకార్యదర్శిగా బొగట విజయకుమార్, కోశాధికారిగా జొన్నల నాగేశ్వరావు, మండల కమిటి సభ్యులుగా గొంది రమణయ్య, రాములు, ఆనంద్, ముత్తేష్, రంగయ్య, సున్నం నర్సింహారావు, సురేందర్, గోపిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# మండలంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం




- జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి
- రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ల రమేష్ మాదిగ

**వెంకటాపురం జులై 10 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోకల శివ,మండల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇంచార్జ్ చాతాళ్ల రమేష్ మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా ఇన్చార్జ్ తడుగుల విజయ్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్రను,ఎమ్మార్పీఎస్ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను,సమాజానికి చేసిన సేవలను వివరించారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా జరిగే జెండా ఆవిష్కరణను అన్ని వర్గాల ప్రజలతో ఘనంగా నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంమాదిగ, మండల ప్రధాన కార్యదర్శి గుద్దేటి చంటి, నాయకులు యాసం వెంకటేశ్వర్లు, రమేష్, సందీప్, విష్ణు, నవీన్, కళ్యాణ్, నాగార్జున, కృష్ణ, తరుణ్ తదితరులు మాదిగలు పాల్గొన్నారు.

## గడువులోగా భవిత కేంద్రం పనులు పూర్తి చేయాలి

– జిల్లా అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, జూన్ 10, (ప్రజాజ్యోతి): భవిత కేంద్రం మరమత్తు పనులు గడులోగా పూర్తి చేయాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



అధికారులనుఆదేశించారుమంగళవారంమిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గల భవిత కేంద్రాన్ని ఆయన సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. 4 లక్షల 30 వేల రూపాయల నిధులతో భవిత కేంద్రంలో టాయిలెట్స్,ఫ్లోరింగ్, ప్రహరీ గోడ నిర్మాణం, డోర్లు, కిటికీల ఏర్పాటు, కరెంటు ,కలరింగ్ తదితర పనులు చురుకుగా సాగుతున్నాయి. పనులను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ పరిశీలించారు. విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఈనెల 15లోగా పూర్తి చేయాలని కోరారు. భవిత కేంద్రం ప్రహరీ గోడ లోపలి వైపు పూర్తిగా ఎర్రమటితో చదును చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలు నాయక్, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఏఈ జగన్ తదితరులున్నారు.

## ముస్కూల లక్ష్మీనరసింహారెడ్డి మృతి బాధాకరం

లక్ష్మీ నరసింహారెడ్డి మృతి పెన్షనర్ల సంఘానికి తీరని లోటు

కోదాడ టౌన్, జూన్ 10 (ప్రజా జ్యోతి):



పెన్షనర్ ముస్కూల లక్ష్మీనరసింహారెడ్డి మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నరసింహారెడ్డి మృతి పట్ల సంతాప సభను ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానానికి ఎదిగేందుకు అహర్నిశలు కృషి చేశారని రిటైర్మెంట్ అనంతరం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అభివృద్ధికి ఆయన నిరంతరం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం తోటి పెన్షనర్లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, హనుమారెడ్డి, హమీద్ ఖాన్, అమృత రెడ్డి, జగన్మోహన్ రావు, విద్యాసాగర్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి

ఎంపీడీవో శేషు కుమార్

తుంగతుర్తి, జూన్ 10,(ప్రజా జ్యోతి): పిల్లల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి అని ఎంపీడీవో శేషు కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తగూడెంలో అమ్మఒడి అంగన్వాడి బాట కార్యక్రమం పై పిల్లల తల్లులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ... ప్రతి




తల్లిదండ్రులు తమ పిల్లలను భవిష్యత్తు కోసం తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు. మూడు సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ అందించే పౌష్టికాహారాన్ని పిల్లలు తీసుకోవాలని అన్నారు . ఈ పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పిల్లలలో ఎదుగుదల వస్తుందని ,శారీరక ,మానసిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడి కేంద్రాలలో అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీజ ,ఉపాధ్యాయుడు వెంకట మల్లు ,పంచాయతీ సెక్రెటరీ నాగరాజు ,అంగన్వాడి టీచర్ శారద ,ఆయాలు పుష్ప ,ఎలేంద్ర ,ఆశా కార్యకర్త కొమరమ్మ ,తల్లులు,ఎస్ హెచ్ జి మహిళలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి

తహసిల్దార్ వాజిద్ అలీ

కోదాడ టౌన్, జూన్ 10 ( ప్రజా జ్యోతి): భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే గ్రామ గ్రామాన భూభారతి రెవెన్యూ సదస్సులని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వాజిద్ అలీ అన్నారు.




మంగళవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ రకాల సమస్యలు తెలుపుతూ 60 మంది రైతులు దరఖాస్తులు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి దరఖాస్తులనుపరిష్కరిస్తామన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, తూమాటి నాగిరెడ్డి, ఇర్ల నర్సిరెడ్డి, నవరత్నం రెడ్డి, కుక్కడపు నాగరాజు, కుక్కలకు సైదులు ఆర్ఐలు రాజేష్, జగదీష్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, రెవెన్యూ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిల్లర దందాలకు పాల్పడే వ్యక్తి మందుల సామెల్ కాదు

**దళితునని ఓర్వలేక కొంతమంది కావాలని నాపై కుట్ర**

**చట్ట పరంగా విచారణ జరిపి దోషులెవరో తేల్చాలి**

**తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే**

తుంగతుర్తి, జూన్ 10,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకుల కుట్రలో భాగంగా నాపై కావాలనే వీడియోలు తీసి ఎడిటింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మండిపడ్డారు. తనపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారంపై మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..దళిత ఎమ్మెల్యే అయిన నేను నిత్యం ప్రజల కోసం శ్రమిస్తూ వారి




అభివృద్ధి కోసం పాటుపడుతున్న నన్ను నాపై ప్రజల్లో పెరుగుతున్న ప్రజాధరణ ను చూసి ఓర్వలేక బ్లాక్ మెయిల్ చేయాలని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. గత నలభై ఏళ్లుగా నా జీవితమే తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంతా అభివృద్ధి కోసం మరియు తుంగతుర్తి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నాను అన్నారు. అలాంటి నామీద ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. నాపై తప్పుడు వీడియోలు సృష్టించిన వారిపై కేసు నమోదు చేసి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి తుంగతుర్తి సింగిల్ విండో డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎనగందుల సంజీవ, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు ,సుంకరి జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు,దాసరి శీను, కలకోట్ల మల్లేష్, కొండరాజు, మంగళపల్లి




చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎల్సోజి నరేష్,ఆలయ నాగరాజు, కటకం సూరయ్య, వీరబోయిన రాములు, ముత్యాల వెంకన్న , మల్లెపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి తో అన్నదమ్ముల మధ్య, కుటుంబాల మధ్య వివాదం

రైతుల భూములకు రక్షణ కవచంగా భూభారతి

భూభారతి చట్టంతో సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఇచ్చిన ప్రతి హామీని వంద శాతం అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం

ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, జూన్ 10,(ప్రజా జ్యోతి): దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం



రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతులకు విశ్వాసం కల్పించే విధంగా వారి భూములకు రక్షణ కవచంలా ఉండేలా భూ భారతీ చట్టాన్ని తీసుకు వచ్చిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో తెచ్చిన ధరణి తో గ్రామాల్లో అన్నదమ్ముల మధ్య, కుటుంబాల మధ్య ఘర్షణలు జరిగాయని అన్నారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు రైతు సంఘాలు అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకువచ్చిందన్నారు. భూభారతి చట్టం ద్వారా నూటికి నూరు శాతం భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, అధికార కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని అందుకే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని వంద శాతం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి తుంగతుర్తి సింగిల్ విండో డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎల్సోజి నరేష్,ఆలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు ,సుంకరి జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పల రాంబాబు,దాసరి శీను, కలకోట్ల మల్లేష్, కొండరాజు, మంగళపల్లి నాగరాజు, కటకం సూరయ్య, వీరబోయిన రాములు, ముత్యాల వెంకన్న , మల్లెపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం

ఇంటి ఇంటికి 5 వ రోజు బడిబాట ప్రచారం

ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య

కోదాడ బాయ్స్ హై స్కూల్ బడి బాట ప్రచారం

కోదాడ టౌన్, జూన్ 10 (ప్రజా జ్యోతి): పీఎం శ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు కోదాడ పట్టణం ముత్యాలమ్మ గుడి బజార్, పోలీస్ స్టేషన్ల , ముస్లిం బజార్ లో 5 వ రోజు బడి బాట ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ఉచితంగా టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ మధ్యాహ్న భోజనం






వారానికి మూడు గుడ్లు రాగి జావ అందించడంతోపాటు, మెడికల్ చెకప్, చదువుతోపాటు సంస్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరుగుతుంది. కంప్యూటర్, సాంకేతిక పరిజ్ఞానంతో, డిజిటల్ ఎ ఐ కృత్రిమ మేధా అనుసంధానంతో బోధన జరుగుతున్నదని తెలిపారు. 10 వ తరగతి ఫలితాలు లో 571 మార్కులతో తాళ్లూరి రేఖ శ్రీ జిల్లా టాపర్ గా ప్రతిభ కనబరిచి, 500 మార్కులు పైగా 7 గురు విద్యార్థులు సాధించినట్లు, ఎన్ ఎం ఎం ఎస్ మెరిట్ స్కాలర్షిప్ లు 3 గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుల బృందం గత 5 రోజుల నుండి కరపత్రం, ఫ్లెక్సీ తో ఇంటి ఇంటికి తిరుగుతూ తమ పాఠశాల లో ఉన్న వసతులు, సౌకర్యాలు, ఫోకస్ పెడుతున్న అంశాలను తల్లి తండ్రులు కు తెలియజేస్తూ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇ. శ్రీనివాస్ రెడ్డి, డి. లింగయ్య, కె. రామకృష్ణ, కె. పాండురంగ చారి, ఎస్. బ్రహ్మానందం, ఎం. జానకి రామ్,ఎం.చిన్నప్ప, కె. రవి, ఎన్. సురేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలాల్లో రైతులు బిజీ..

దుక్కులు దున్నడంలో నిమగ్నం

మరో వారం, పది రోజుల్లో వేయనున్న విత్తనాలు

నిడమనూరు, జూన్10(ప్రజాజ్యోతి): వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు పొలం పనుల్లో నిమ గ్నమయ్యారు. తొలకరి జల్లుకు ముందుగా దుక్కులు దున్నడం,



సేంద్రియ ఎరువులు సిద్ధం చేసు కోవడం తదితర పనుల్లో బిజీగా ఉన్నారు. మరో వారం, పది రోజుల్లో విత్తనాలు విత్తనున్నారు. నిడమనూరు మండలంలో సాధారణంగా 60 వేల ఎకరాల పంటలు సాగవుతాయి. ఇందులో ప్రధానంగా వరి,పత్తి, కంది తదితర పంటలు సాగు చేస్తారు.

### సేంద్రియ ఎరువులతో లాభాలు:

సేంద్రియ ఎరువులతో అనేక బాభాలు ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ముందు జాగ్రత్తలతోనే అధిక దిగుబడులు సాధించ వచ్చని చెబుతున్నారు. ముందుగా గతేడాది వేసిన పంటను తీసివేయాలి. లోతు తక్కువ ఎర్ర చక్క నేలల్లో, అడుగున గట్టిపొర ఉన్న నేలల్లో దుక్కి చేయాలి. మట్టి నమూనాల పరీక్ష అనంతరం ఫలితాల ఆధారంగా ఎరువులు వేయాలి. ఇనుప నాగలి లేదా ట్రాక్టర్లకు పెద్ద నాగలితో లోతు దుక్కి వేయాలి. దీనివల్ల భూమిలో గట్టిపొర పగిలి నేల గుల్లబారి వర్షపు నీరు ఇందుతుంది. దీనివల్ల మెట్ట పంటలో 35–40 శాతం వరకు దిగుబడి పెరిగే అవ కాశాలున్నాయి. విత్తనం వేయడానికి ముందే ప్రధానంగా పశువులు, కోళ్లు, గొర్రెలు, మేకల, వానపా ముల సేంద్రియ ఎరువులను వేస్తే విత్తనం బాగా మొలకెత్తి అధిక దిగుబడులు పొందవచ్చు. మిషన్ కాకతీయలో భాగంగా చెరువుల పూడిక మట్టిని పొలాలకు వేయడంతో తరలించుకుంటే ఇందులో సేంద్రియ కర్బనం,



నత్రజని, భాస్వరం, పొటాస్, జింక్, బోరాన్, కాల్షియం, మెగ్నిషియం మొక్కలకు బలాన్ని ఇస్తాయి.


### సిద్ధం చేసుకోవాలి:నిడమనూరు, ఏవో మునికృష్ణ

మరో వారం పది రోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది. తొలకరి వర్షాల కంటే ముందుగా పొలాలను సిద్ధం చేసుకోవాలి. భూమి సారాన్ని బట్టి పంటలను వేసుకుంటే దిగుబడులు పొందవచ్చు

## మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ఎం ఇ ఓ బాలాజీ నాయక్

దామరచర్ల, జూన్ 10,( ప్రజాజ్యోతి ): మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ కోరారు . దామరచర్ల లోని స్థానిక ఎమ్మార్సీ భవనంలో మండల పరిధిలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు, పాఠశాలలో పనిచేసే శానిటేషన్ సిబ్బందికి ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ



కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ప్రభుత్వం నిర్దేశించిన పోషక పదార్థాలతోరుచిగా, శుచిగా తయారుచేసి పరిశుభ్రమైనవాతావరణంలో విద్యార్థులకు అందించాలన్నారు. బియ్యం,పప్పు దినుసులు సురక్షిత ప్రదేశాలలో నిలువ ఉంచాలని నూనె, ఇతర వంట దినుసులు తాజాగా నాణ్యంగా ఉండే విధంగా చూడాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది పాఠశాల పరిసరాలతో పాటు మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాఠశాల ఆవరణలోమొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బండ వెంకట్ రెడ్డి, సైదా నాయక్, బాలు, డిఆర్పి గోవర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శుచి, శుభ్రతతో మధ్యాహ్న భోజనం అందించాలి: పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలి

కోదాడ టౌన్, జూన్ 10 (ప్రజా జ్యోతి): శుచి శుభ్రత తో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వేడివేడిగా అందించాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు.మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన



నిర్వాహణ కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్ కు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలు పున: పారంభానికి ముందే మధ్యాహ్న భోజన నిర్వహణ తీరుతన్నులను పరిసరాల పరిశుభ్రత, పాఠశాల పరిశుభ్రత మరుగుదొడ్ల నిర్వహణపై శిక్షణనిస్తూ ఈ విద్యా సంవత్సరంలో గతం కంటే మెరుగుగా పరిశుభ్రత పైన రుచికరమైన నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని పరిసరాలను పాఠశాల గదులు పాఠశాల ఆభరణం మరుగుదొడ్లు త్రాగునీటి నిర్వహణ మొదలగు అన్ని



సౌకర్యాలు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందించుటకు అందరూ తోడ్పడాలని ప్రధానోపాధ్యాయులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెంచుటకు తోడ్పాటు అందించాలని ఆ దిశగా కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉసుకుల రామారావు, జి రాజు, డి వెంకటేశ్వర్లు రిసోర్స్ పర్సన్ ఆజిముద్దీన్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల వంట నిర్వాహకులు, శానిటేషన్ వర్కర్లు సిఆర్పిలు సీతారాం, సురేష్, శ్రీను ఏం ఐ ఎస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు మేడ పైనుంచి పడి ఒకరు మృతి



**బాన్సువాడ జూన్ జూన్ 10(ప్రజా జ్యోతి)** భారీ ఈదురుగాలలకు మేడ పైనుంచి పడి ఒకరు మృతి చెందిన ఘటన బాన్సువాడ లో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. తాడ్కోల్ శివారులోని కేసిఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ లో ఇంటి పై పడుకున్నా ప్రభు ఒక్కసారిగా వీచిన ఎదురుగాలులకు లేచి ఇంట్లోకి వెళ్దామని నిలబడడంతో ఆ గాలి వేగానికి దాబా పైనుంచి ఎగిరి కింద పడ్డాడు. భవనం పైనుంచి భారీ శబ్దం రావడంతో కాలనీ వాసులు వచ్చి చూసేసరికి ప్రభు తలకు బలమైన గాయాలై మృతి చెందాడు. ఈ దురదృష్ట సంఘటన కాలనీవాసులకు శోక సంద్రంలో మునిగిపోయారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేత

- సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలి
- జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చూడాలి
- టీడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని కామారెడ్డి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఖండించారు. మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా జయింట్ కలెక్టర్ ( రెవెన్యూ ) విక్టర్ , జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి ఛానల్ జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాసరావుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీనివాసరావుని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాలలో, దేశంలో ఎక్కడైనా జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. జర్నలిస్టుల రక్షణకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తయారుచేసి వాటిని అమలు చేసే విధంగా పోలీస్, రెవెన్యూ శాఖలను ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు కృష్ణమూర్తి, డాకూరి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాములు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ కే దశరథ్, ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, జె. తిరుపతిరెడ్డి, బీసు రాకేష్, సంయుక్త కార్యదర్శి సుంకరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 10:** కామారెడ్డి ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా మాదిగ సేవా సమితి. గర్గుల గ్రామానికి చెందిన నిమ్మ నరసయ్య పక్షపాతంతో బాధపడుతూ గత కొద్దిరోజుల క్రితం చనిపోవడంజరిగింది .అతని కుటుంబానికి అండగా మేమున్నామంటూ కామారెడ్డి జిల్లా మాదిగ సేవా సమితి సభ్యులు తమకు తోచినంత సహాయం చేయగా 3000 రూపాయలు అతని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ సేవా సమితి సభ్యులు కామారెడ్డి మరిపల్లి అరుణ్ , మరియు గర్గుల్ గ్రామానికి చెందిన చిట్టపురం శంకర్,స ంగరాయపల్లి శివోల మల్లేష్ గర్గుల్ గ్రామానికి చెందిన మాదిగ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపాలి


- బడిబాటలో ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు



**బిబిపేట మండలం ప్రజా జ్యోతి జూన్ 10** బిబిపేట మండల కేంద్రంలో మంగళవారం బడిబాటలో భాగంగా ముదిరాజువాడా మరియుఇందిరా నగర్ కాలనీలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందరూ 5 ప్లస్ పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య మరియు మధ్యాహ్న భోజనం స్కాలర్షిప్ ఉచిత యూనిఫార్మ్ మరియు ఉచిత టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని కాబట్టి అందరు కూడా ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల్ని చేర్పించాలని బడిబాట నిర్వహించడం జరిగింది. ఇట్టి బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు అనంత కుమార్ మహిపాల్ కిషన్ రావు సబితా మేడం శ్యామల మేడం పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 10** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన సామాజిక న్యాయం హామీనీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి,ఎస్సీ,ఎస్టీ కులాలకు సంబంధించి మంత్రివర్గ విస్తరణలో రాజ్యాధికారాన్ని ఇవ్వడం హర్షణీయమన్నారు జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి దక్కాలనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సంకల్పంలో భాగంగానే ఎస్సీ, ఎస్టీ,బీసీలకు కేబినెట్ లో చోటు , టి పీసీసీలో పదవులు దక్కాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీ పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల మతాలకతీతంగా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దళితులకు, బీసీలకు కేటాయించిన మంత్రి పదవులు, పార్టీ పదవులే కాంగ్రెస్ పార్టీ,ప్రజా ప్రభుత్వ పనితీరుకు ప్రజా పాలనకే నిదర్శనమన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం సాధ్యమని బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో కులగణన, ఎస్సీ వర్గీకరణ చేయడమే కాకుండా వాటిని పదువుల పంపిణీలో అమలు చేస్తూ దేశానికే తెలంగాణ మార్గం చూపుతుందని దేశంలో కులగణన చేస్తే ఎస్సీ, బీసీలకు ఎలాంటి రాజకీయ , ఇతర ప్రాధాన్యాలు చేకూరుతాయనే విషయంలో తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచిందన్నారు ఇలా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ఎస్సీ,ఎస్టీ,బీసీ కులాల సంక్షేమం కోసం ప్రభుత్వంలో తన వంతు పాత్ర పోషిస్తూ సలహాలు ఇస్తున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపుతున్నామన్నారు

# ప్రతిసారి మున్నూరు కాపులకు అన్యాయం

- రాష్ట్ర కార్యదర్శి డోంగ్లి శ్రీనివాస్!



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 10** మంత్రివర్గ విస్తరణలో మున్నూరు కాపు బిడ్డకు మంత్రిపదవి ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమని రాష్ట్ర కార్యదర్శి , ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ డోంగ్లి శ్రీనివాస్ ఈ విషయాన్ని యావత్ తెలంగాణ మున్నూరు కాపులందరూ తీవ్రంగా ఖండించాలని అన్నారు కార్పొరేషన్ ప్రకటించి 16 నెలలు గడిస్తున్న ఈ విషయాన్ని ప్రభుత్వాన్ని నిలదీయకపోవడం అవమానకర విషయని ఇంకా ఎన్ని రోజులు ఇలాంటి బానిస బతుకులు బతకాలంటు ప్రభుత్వంలో ఒక్కరంటే ఒక్కరు మున్నూరు కాపులు మంత్రివర్గంలో లేకపోవడం చాలా సిగ్గుచేటని ఈ విషయాన్ని యావత్ తెలంగాణ మున్నూరు కాపు కుల బంధువులందరూ గమనించలని పార్టీలకతీతంగా మనమందరం కలిసి ఉద్యమం చేస్తేనే మన మున్నూరు కాపు భవనమే గాని, కార్పొరేషన్ గాని సాధించుకోగలుగుతామన్నారు . మునుముందు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# బీర్కూర్ మండలంలో గాలి తూఫాన్ వల్ల రోడ్డు మీద పడిన చెట్లు



**ప్రజా జోతి బీర్కూర్ జూన్ 10.** ర్కూరు మండలంలో సోమవారం రోజు రాత్రి విచ్చలంగా గాలి తుఫాను వల్ల ఎన్నో చెట్లు కరెంటు స్తంభాలు పడిపోవడం జరిగింది. ముఖ్యంగా తిమ్మాపూర్ నసల్లాబాద్ ప్రధాన రహదారిపై పెద్ద భారీ చెట్లు విరిగి పడడం వల్ల వాహనాల రాకపోక చాలా సేపు ఆగిపోవడం జరిగింది. తర్వాత స్థానికులు చెట్లను తీసేసి ట్రాఫిక్ ను క్లీన్ చేయడం జరిగింది.

# స్కూళ్లను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి



**బీబీపేట మండల్ ప్రజా జ్యోతి జూన్ 10** బిబిపేట మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి ఎం శ్రీనివాస్ గారు కేజీబీవీ, జ్యోతిరాజ్ పూలే బాయ్స్,, ఎస్సీ హాస్టల్ విజిట్ చేయడం జరిగింది తేదీ 12 6 2025 నుండి స్కూలు ప్రారంభమైతున్నందున ప్రారంభానికి అన్ని రకాలుగా వసతులు ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది అన్ని రకాల టాయిలెట్స్ కిచెను డార్మెంటరీ క్లీన్ చేసుకొని రెడీగా ఉంచాల్సింది ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏం శ్రీనివాస్ మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ ఏ పిఓ అబ్బ గౌడ్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది ఇన్స్పెక్షన్ చేసి నివేదికలు కలెక్టర్ గారికి పంపించడం జరుగుతుంది

# గాంధీ భవన్‌లో ప్రజా ప్రతినిధులు వినతుల స్వీకరణ

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 10.** మంగళవారం ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ,వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా టిపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతి రోజు ఇద్దరు ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండేలా కార్యక్రమం ప్రజల దగ్గర నుండి నేరుగా వినతులు స్వీకరణ కార్యక్రమాలు.



# భూ భారతితో రైతుల సమస్యలు తీరేనా!

- రెవెన్యూ సదస్సులపైనే రైతుల కోటి ఆశలు
- ప్రతి గ్రామం నుండి వందకిపైగా దరఖాస్తులు
- ప్రతి దరఖాస్తును ఆన్ లైన్‌లో పొందుపరుస్తున్న అధికారులు



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 10** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టంతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయేమో అని రైతులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ భూముల కోసం ప్రవేశ పెట్టిన ధరణి చట్టంలో రైతులు సాధబైనామా,అసైన్మెంట్ భూమల పట్టాలు,సర్వే నెంబర్ మిస్సింగ్,ప్రభుత్వ నుంచి పొందినా భూమి పట్టాల కోసం ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్న సమస్యలు పరిష్కారం కాలేవు.ఈ భూ భారతి చట్టంలోనైనా వీటికి పరిష్కారం దొరికేనా అని రైతులు ఎదురుచూస్తున్నారు.గడిచిన వారం రోజుల్లో రెవెన్యూ అధికారులు గ్రామల్లో రెవెన్యూసదస్సులు నిర్వహించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.అయితే ఈ రెవెన్యూ సదస్సులో ప్రతి గ్రామం నుండి 100 కి పైగా దరఖాస్తులు వస్తున్నాయి. స్వీకరించిన దరఖాస్తులను తహశీల్దార్ సిబ్బందితో ఆన్లైన్ లో పొందుపరుస్తు ఉన్నతాధికారులకు పక్కా సమాచారాన్ని చేరవేస్తున్నారు.వచ్చిన దరఖాస్తుల్లో కొన్ని తహశీల్దార్ స్థాయిలో పరిష్కారం దొరికే సమస్యలు ఉన్నాయి. మరికొన్ని రెవెన్యూ అధికారి స్థాయి వరకు పంపాల్సి ఉంటుంది అని అధికారులు చెప్పున్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి వద్ద పరిష్కరించలేని భూ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారన్నారు.దీంతో భూభారతి చట్టంలో మూడంచెల పద్ధతిలో భూసమస్యల పరిష్కారానికి దారి దొరకడంతో గడిచిన 10 సంవత్సరాలలో పరిష్కారం కాని సమస్యలు భూ భారతిలో పరిష్కరించుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే తహశీల్దార్ లు గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సుల వివరాలను వెల్లడించారు. ఒక రోజు ముందు గ్రామంలో సమాచారాన్ని అందించి రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

**రైతులకు పరిష్కారం చూపే విధంగా నూతన రెవెన్యూ చట్టం**

రాష్ట్ర ప్రభుత్వానికి భూ భారతి చట్టం ప్రవేశ పెట్టి ఇప్పటికే ఉన్నత అధికారులతో మంత్రులు ఎన్నో సార్లు రివ్యూ మీటింగ్ లో పాల్గొని లోటు పాటను గుర్తించి రైతులకు పరిష్కారం చూపే విధంగా నూతన చట్టాన్ని రూపొందించారు. ఇదిలా ఉ ండగా రెవెన్యూ అధికారులకు సీసీఎల్ నుంచి కచ్చితంగా ఆదేశాల అందినట్టు తెలుస్తుంది. రైతులు చేసుకునే ధరఖాస్తులను ఇష్టారీతినా తిరస్కరించవద్దని ఆదేశాలు అందినట్లు తెలుస్తుంది.ప్రతి దరఖాస్తును క్షుణ్ణ%శ%గా పరిశీలించిన తర్వాతనే నిర్ణయం తీసుకోవాలని అధికారులు తెలిపారు. నూతన చట్టంలో ప్రభుత్వ భూములకు పూర్తి రక్షణ దొరుకుతుందని అధికారులు చెప్పున్నారు.

**భూ సమస్యల కోసమే భూ భారతి చట్టం**

**- తహశీల్దార్ గంగాసాగర్**

భూమి సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టంను ఏర్పాటు చేసిందని, రైతులు వారి సమస్యలను రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు.భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని,ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైళ్లను తహశీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు.ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.రెవెన్యూ సదస్సులో ప్రతి గ్రామం నుండి వందకుపైగా దరఖాస్తుల వస్తున్నాయని, ఇప్పటివరకు మండలంలోని రెవెన్యూ సదస్సుల ద్వారా 512 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్ ఆర్ఐ రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సీఎం సహాయనిది కాపీ అందజేత


**ఆర్మూర్ జూన్ 10 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరుమండలం గుత్ప గ్రామం వాస్తవ్యులు బేబీ శివాన్షి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ కోసం గాంధీ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు. ఈ విషయాన్ని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,కి తెలిపారు.ఆయన వెంటనే స్పందించి స్వయానా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1,50,000/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఎల్ ఓ సి కాపీ ఇప్పించిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు.



# దివ్యంగులకు ఉచిత పరికరాలు

**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 10 :** నిజామాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు తెలియజేయునదేమనగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అండ్ తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024-2025 సంవత్సరమునకు గాను శారీరక వైకల్యం గల వారికి, బదిరులకు, అందులకు మరియు మానసిక దివ్యాంగుల సహాయార్థం రెట్రోఫిట్టేడ్ మోటరైజ్డ్ వెహికల్, బ్యాటరి వీల్ చైర్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో, హైబ్రీడ్ వీల్ చైర్, ల్యాప్ టాప్, ట్యాబ్, 5జి స్మార్ట్ ఫోన్లు, మూడు చక్రాల రిక్షా, సాదారణ వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు మొదలగు సహాయ ఉపకరణములను ఉచితముగా పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనది. కావున నిజామాబాద్ జిల్లాలోని దివ్యంగ సోదర సోదరీమణులు, ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ మరియు ఆ పై ఉన్నత చదువులు చదువుచున్న అర్హులైన దివ్యాంగ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని https: //tsobmms.cgg.gov.in వెబ్ సైట్ లో జూన్ 7 నుంచి 18, 2025 లోపు సంబందిత అన్ని ధ్రువపత్రములతో దరఖాస్తు చేసుకొని సంబంధిత దరఖాస్తు ఫారమును జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల, వయో వృద్దుల సంక్షేమ శాఖ, రూం. 17, న్యూ కలెక్టరేట్, నిజామాబాద్ నందు సమర్పించిన చొ అట్టి దరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి అర్హతగల దివ్యాంగులను/ విద్యార్థులను ఎంపిక చేసి సదరు జాబితాను ఉన్నత కార్యాలయమునకు పంపించిన తరువాత నియమ నిబంధనల ప్రకారం అర్హులైన దివ్యాంగులకు/ దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణములను ఉచితముగా పంపిణీ చేయబడును. ఇతరా వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ, రూం. 17, న్యూ కలెక్టరేట్, నిజామాబాద్ గారిని అన్ని కార్యాలయ పనివేలళలో నేరుగా గాని లేదా ఫోను సంఖ్య. 08462-251690 ద్వారా గానీ సంప్రదించాలని తెలిపారు.

# పీసీసీ ప్రధాన కార్యదర్శిగా రాం భూపాల్



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 10 :** నిజామాబాద్ జిల్లాకు చెందిన బీసీ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన చిన్నబ్బు రాం భూపాల్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియమించారు. ఈ మేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. సి వేణు గోపాల్ ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాలు వెంటనే అమలు లోకి వస్తాయని తెలిపారు. మొత్తం 69 మంది ప్రధాన కార్యదర్శులను నియమించగా అందులో జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు రాం భూపాల్ కు చోటుదక్కడం విశేషం. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజుల్ పెట్ కు చెందిన రాం భూపాల్ 1991 నుంచి 95 వరకు సిటీ, ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా, 1997 లో ఎన్ ఎస్ యు ఐ సిటీ ప్రధాన కార్యదర్శిగా, 2002 లో జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2005 లో స్టేట్ ఎన్ ఎస్ మిస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా, 2009 లో యూత్ కాంగ్రెస్ లో, 2012లో యూత్ కాంగ్రెస్ ఆమ్ ఆమ్ ఆద్మీ స్టేట్ కోఆర్డినేటర్ గా, 2014 లో బీసీ సెల్ కోఆర్డినేటర్ గా, 2017 లో పి సి సి స్టేట్ సెక్రటరీగా పని చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధిష్టానం టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హం దాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని, పార్టీ కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌కు నిరసన



**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 10 :** సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ కు నిరసనగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని పాత్రికేయులు నిరసన తెలుపుతూ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ, పత్రిక స్వేచ్ఛపై దాడి ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టులాంటిదని పలువురు విమర్శించారు. ఈ దాడిని మేధావులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని వారు కోరారు. దాడుల సంస్కృతిని ప్రోత్సహించే వాళ్ళు ఎవరైనా తగు మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, సాక్షి రిపోర్టర్లతో నీలం పాటు వివిధ పత్రికల ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు శంఖర్ దయాల్ చారి, వెంకటేష్ గౌడ్, గోపాల్ గౌడ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండయ్య గారి కుంటను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలి

– రెవెన్యూ సదస్సులో ఉసిరికపల్లి గ్రామస్తుల డిమాండ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 10:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి బాట రెవెన్యూ సదస్సులు భూ భారతి చట్టం రైతుల చుట్టం కార్యక్రమంలో భాగంగా ఉసిరికపల్లి గ్రామంలో కొండయ్య గారి కుంట భూములను రైతులకు రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని గ్రామస్తులు రైతులతో కలిసి మండల ఉప తహసిల్దార్ మహమ్మద్ షఫీయోద్దీన్ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం బిజెపి నాయకులు అశోక్ సాదుల మాట్లాడుతూ ఉసిరికపల్లి గ్రామంలో సర్వే నంబర్ 276 కొండయ్య గారి కుంట భూములను గత 30 సంవత్సరాలుగా గ్రామానికి చెందిన 34 మంది రైతులు ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కావున ప్రభుత్వం ఈ రైతుల యందు దయతలచి ఈ సర్వే నంబర్ 276 కొండయ్య గారి కుంట భూములను రెగ్యులరైజ్ చేసి ఈ భూములలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించగలరని కోరుకోవడం జరిగింది.దీని ద్వారా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు వస్తే ప్రభుత్వం, బ్యాంకుల ద్వారా వచ్చే రుణాలను, సంక్షేమ పథకాలను పొందవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుష్మ,గ్రామ రైతులు నల్ల బాలయ్య,సాదుల భాస్కర్,పోతరాజు బాలేష్, నిరుడి బాలేష్, మల్లేష్, సహదేవ్, రమేష్, సాదుల లింగం, కుందనపల్లి సహదేవ్, లచ్చయ్య, దుర్గయ్య, లక్ష్మణ్, శివరాములు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పరిశుభ్రత ముఖ్యం

– మండల విద్యాధికారి సత్యనారాయణ – పారిశుద్ధ్య నిర్వహణపై ఒకరోజు శిక్షణ



**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 10 :** వేసవి సెలవుల అనంతరం తెలంగాణ లో జూన్ 12 గురువారం నుండి బడులు పున:ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలల పరిశుభ్రత పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు మండల విద్యాధికారి సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు ఒక రోజు శిక్షణ మండల వనరుల కేంద్రం కొల్చారంలో నిర్వహించి మండల విద్యాధికారి సత్యనారాయణ రావు మాట్లాడుతూ పారిశుధ్యం పై వారికి పలు సూచనలు చేశారు. వేసవి సెలవుల అనంతరం బడులు పున:ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలల పరిశుభ్రత మరియు పారిశుధ్యం పై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉండాలన్నారు. హాజరైన పాఠశాల పారిశుద్ధ కార్మికులకు అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్ వెంకటేశం, మండల వనరుల కేంద్రం సిబ్బంది రాజశేఖర్ మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణ సిఐగా భాద్యతలు చేపట్టిన మహేష్

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 10 :** మెదక్ పట్టణ సీఐ నాగరాజు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మహేష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ



కాగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మెదక్ పట్టణం సీఐ నాగరాజును ఐజి కార్యాలయం కు అటాచ్ చేశారు. ఏడాది క్రితమే బాధ్యతలు చేపట్టిన నాగరాజు పట్టణంలో పలు చర్యలు చేపట్టారు. ఇసుక, మట్టి వ్యాపారం పై ఉక్కుపాదం మోపారు. నిజాయితీని నమ్ముకుని విధులు నిర్వహించిన సీఐ బదిలీ కావడం పై సర్వత్రా చర్చ సాగుతోంది. కనీసం రెండేళ్లు పూర్తి కాకుండానే బదిలీ కావడం వెనుక మాఫియా సిండికేట్ హస్తం ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. సీఐ విధులు నిర్వహించిన నాగరాజుకు పట్టణం పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

## వికలాంగులకు ఉపకరణముల ఉచిత పంపిణికి అన్ లైన్ ద్వారా దరఖాస్తుల ఆహ్వానం

– డిడబ్ల్యుఓ హైమావతి



**మెదక్ (ప్రజాజ్యోతి), 10 జూన్ :** వికలాంగుల సహాయ ఉపకరణ ముల పంపిణీ కై ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డి .డబ్ల్యు. ఓ హైమావతి మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా అవసరమైన అర్హత కల్గిన వికలాంగులకు వివిధ సహాయక ఉపకరణములు ఉచిత పంపిణి చేయుటకు గాను అన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తు 2025-26 సంవత్సరమునకు గాను మెదక్ జిల్లా కు ఈ క్రింద తెలిపిన వివిధ సహాయక ఉపకరణములు కేటాయించడ మైనదన్నారు. రెట్రో పిట్టేడ్ మోటో రైజ్డ్ వెహికిల్(30), బ్యాటరి వీల్ చైర్(9), మొబైలు బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్ (12), బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్ (1), హైబ్రిడ్ వీల్చైర్ అటాచ్మెంట్ వీల్చైర్ (3) ల్యాప్టాప్ (డిగ్రీ స్టూడెంట్స్ (10), ల్యాప్టాప్ (హైయర్ ఎడ్యుకేషన్) (5), టబస్ (7), 5%స్త్ర% స్మార్ట్ ఫోన్ (1), ట్రై సైకిల్స్ (4), వీల్ చైర్స్ (4), చంక కర్రలు (15), వినికిడి యంత్రము లు(1), అంధుల చేతి కర్రలు(15), స్మార్ట్ కేన్ (7), ఎంసీఆర్ చప్పల్(7). పైన తెల్పిన సహాయ ఉపకరణ ముల మంజూరి కై అర్హత గల వికలాంగులు తేది.07.06.2025 నుండి :18.06.2025 %https://tsobmms.cgg.gov.in% 3 5 5 5 చేసుకోవచ్చును. నమోదు చేసిన దరఖాస్తుతో పాటు గా మెడికల్ బోర్డు (సదరం) ధ్రువ పత్రము, ఆదాయ ధ్రువ పత్రము (లేటెస్ట్), కుల, నివాస ధ్రువ పత్రములు, వయస్సు ధ్రువ పత్రము, వైకల్యము కనిపించే పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు (3), ప్రస్తుత విద్యా సంవత్సరములో విద్యనభ్యసిస్తున్న బోనఫైడ్ మరియు కళాశాల వారి లేఖ (రెట్రో పిట్టేడ్ మోటో రైజ్డ్ వెహికిల్, లాప్ టాప్, టబస్, మొబైలు బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 జి స్మార్ట్ ఫోన్స్ (నిరుద్యోగ శారీరక వైకల్యము గల వారు రెట్రో పిట్టెడ్ మోటో రైజ్డ్ వెహికిల్ కొరకు నోటరీ చే అట్టేస్ట్ చేయబడిన రూ.100/- నాన్ జుడిషియల్ స్టాంప్ పేపర్ పై సెల్ఫ్ డిక్లరేషన్) జతపర్చిన దరఖాస్తులు తేది: 19 తేది సాయంత్రం 5.గం.!! లోపుగా జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, మెదక్ జిల్లా యందు అందజేయవలసినదిగా తెలియజేశారు.

# రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలి

## – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**మెదక్ (ప్రజాజ్యోతి), 10 జూన్ –**ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వివిధ సంక్షేమ హాస్టల్స్ , కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత మెరుగ్గా సమర్థవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు వివిధ సంక్షేమ హాస్టల్స్ ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్స్ తో 2025-26 సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సమర్థ నిర్వహణకు కలెక్టర్ తగు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ మరింత మెరుగ్గా నిర్వహణ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.క్షేత్రస్థాయిలో సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్ స్థాయిలో ఆకస్మిక సందర్శించినప్పుడు సంక్షేమ హాస్టల్ నిర్వాహకులు విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందిస్తూ పరిశుభ్రమైన ఆహారం అందించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల నిర్వహణ పటిష్ట కార్యాచరణ ద్వారా అవగాహన సదస్సులో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి విద్యాసంస్థల్లో టీచింగ్ నాన్ టీచింగ్, ఉపాధ్యాయులు, కుక్, కమాటీలతో సమావేశాలు నిర్వహించుకుని చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో బుష్ క్లియరెన్స్ చేపట్టాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత తో పాటు తప్పనిసరిగా లైట్స్ ఉండాలని, విద్యార్థులతో ఎవరు కూడా ఇతర పనులు చేయించవద్దని, నాణ్యమైన గుణాత్మక విద్య, అందించడంతో పాటు మానసిక శారీరక, దృఢత్వానికి ఆసక్తికరమైన క్రీడలు మీద విద్యార్థినీ విద్యార్థులు మొగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సురక్షితమైన ఆహారాన్ని సిద్ధం చేయడానికి, కుక్, కమాటీలు, వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తప్పనిసరిగా మాస్కు ధరించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవడంతోపాటు వంటగది పరిశుభ్రతహాఅనేది వ్యాధులు మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి చాలా ముఖ్యం.హాఅని తెలిపారు.వంటగది ఉపరితలాలు మరియు పనిముట్లను శుభ్రపరచడం, ఆహారాన్ని సరిగ్గా నిల్వ చేయడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. వంట చేసే సిబ్బందికి తప్పనిసరిగా టీ హబ్ సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తద్వారా వారి హెల్త్ ప్రాబ్లమ్స్ ముందే గుర్తించవచ్చు అన్నారు. కూరగాయ నిల్వలు వంట ఉండే సామాగ్రి భద్రపరిచి విధానం, స్టోర్ రూమ్ పరిశుభ్రత చర్యలు చేపట్టాలన్నారు.కాలం చెల్లిన వంట వండే నిత్యవసర వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో వాడవద్దని తెలిపారు. స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులు ఒక్కసారి ఓపెన్ చేసి వాడి భద్రపరిచేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వంట వండటం వండిన తదుపరి ఆహార నాణ్యతలను టేస్ట్ చేయడం అనేది ఫుడ్ కమిటీలు చర్యలు తీసుకోవా లన్నారు. ఆహార నాణ్యతల కు సంబంధించి రిజిస్టర్ పెట్టుకుని రిజిస్టర్లో ఏ రోజుకు ఆరోజు ఫుడ్ టెస్టింగ్ చేసిన వారి పేర్లు సంతకాలతో పాటు నమోదు చేయాలన్నారు. రుచి శుచికరమైన ఆహారం మాత్రమే విద్యార్థినీ విద్యార్థులకు అందించాలని తద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండడంతోపాటు చదువులతో ఆసక్తి కనబరుస్తారని తెలిపారు పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించినప్పుడు వారితో సమన్వయంగా మెలగాలని ప్రభుత్వ విద్యా బోధనపై పిల్లల సత్ప్రవర్తన పై ప్రభుత్వ విద్యాసంస్థల వసతులు చర్చించుకొని, తద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ కేజీబీవీలు, లలో సీసీటీవీల కెమెరాల అమరిక పూర్తయిందని పటిష్ట పర్యవేక్షణకు కలెక్టరేట్ కార్యాలయం ద్వారా మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం మెరుగుపరచుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించి ఏ ఒక్క సంఘటన జరగటానికి వీలులేదని చెప్పారు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వహించేటప్పుడు సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించి ఇటువంటి సంఘటనలు జరగడానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా అనుకోని సంఘటన సంభవించి నప్పుడు వెంటనే డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి కి తెలియపరచి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవా లన్నారు.సమయం ఇప్పుడే ప్రారంభమైందని 2025 -26 సంవత్సరంలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తూ పాస్ పర్సంటేజీలో గతంలో కంటే భిన్నంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా ఈసారి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా విద్యార్థినీ విద్యార్థులను కేటగిరి వారీలుగా విభజించి సబ్జెక్టులలో వెనుకబడిన వారిని నైపుణ్యత గల అభ్యసన ద్వారా ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఆర్ బి ఎస్ కే క్లీనింగ్ వైద్య పరీక్షలు పిల్లలందరికీ చేయించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు పటిష్ట ప్రణాళికతో నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సంబంధిత అధికారు లకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి.ఇ.ఓ రాధా కిషన్ ,గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్,మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ప్రభుత్వ సంస్థల ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం.. సుపరిపాలన అందించాం

– మున్సిపల్ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేయాలి
– మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 10 :** జిల్లా కేంద్రంలో మెదక్ పట్టణ బిజెపి కార్యవర్గం మంగళవారం ఎన్నుకున్నారు. బిజెపి పట్టణాధ్య క్షుడు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ హాజరై ప్రశాంగించారు.పేదల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించపడుతుందన్నారు. మోదీ 11 ఏళ్ల పాలనలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, డస్ సవరణ బిల్లు, మహిళా బిల్లు, పెద్ద నోట్ల రద్దు ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలని తెలిపారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లైనా సందర్భంగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ. అభివృద్ధి పనులు గురించి ప్రజలకు వివరించాలని నూతన కార్యవర్గానికి సూచించారు. సమావేశం లో ఇంచార్జ్ శ్రీ పాల్ ,ఓబీసీ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ ,నాయకులు లోకేష్,నాగరాజ్ ,అల్లం మధు ,రాజు, బక్క వారి శివ ,ఆకుల రాము ,బుద్ధి ఆంజనేయులు, ముక్క సుధాకర్, నరసింహులు, రాహుల్ ,ప్రవీణ్, కిరణ్,వేణు ,బంటి, సన్నీ ,చిరంజీవి, తదితరులు పాల్గొనగా నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కార్యవర్గం**

పట్టణ అధ్యక్షులుగా నాయిని ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ లుగా చల్ల సత్యం, కోతొల శేఖర్, ఏంజి రాహుల్, అంకం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీలుగా ఆకులరాములు, బి.ఆంజనేయులు సెక్రటరీలుగా జి.సాయి కిరణ్ కే.ప్రవళిక, ఇ.భవాని, జి.నర్సింలు కోశాధికారిగా బి.విట్టలేష్ సభ్యులు మ్యాకల సాయిదీప్, జక్కుల శేఖర్, నరేందర్, ఇప్ప నరేష్ తదితరులు ఎన్నికయ్యారు.

## బస్సు- ద్విచక్రవాహనం ఢీ హెూంగార్డు మృతి




**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 10 :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ దుర్ఘటన మంగళవారం మధ్యాహ్నం కొల్చారం మండలం పొత్తంశెట్టిపల్లి శివారులోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో జరిగింది. నర్సాపుర్ మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన మొనావత్ శివరాం కౌడిపల్లి పోలిస్ స్టేషన్ లో హెూంగార్డు గా విధులు నిర్వహిస్తున్నారు. విధులు ముగించుకొని తన స్వగ్రామం వెళ్లి తిరిగి మెదక్ వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ఎదురుగా మెదక్ డిపో బస్సు పఠాన్ చెరువు వైపు వెళ్తున్న క్రమంలో ఎదుఎదురుగా బస్సు- ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో శివరాం అక్కడికక్కడే మృతిచెందారు. ఘటనా స్థలికి స్థానిక పోలీసులు చేరుకొని మృతదేహాన్నీ పోస్టుమార్ధం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.మృతుడు శివరాం కు భార్య తో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## డిగ్రీ గురుకుల కళాశాలలో చేరండి

పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 10,** మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో చేరండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల రామాయంపేట ప్రవేశాల పోస్టర్స్ ను అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా విద్యాశాఖ అధికారిరాధాకిషన్ ,సంబంధిత డిస్టిక్ కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ శిరీష, సంబంధిత సంక్షేమ అధికారులతో కలిసి కలెక్టర్ పోస్టర్స్ ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరమునకు గాను సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల రామాయంపేట మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ పూర్తి చేసుకున్న వారికి ప్రవేశాలకు 60 శాతం సోషల్ వెల్ఫేర్ విద్యార్థినిలకు, 40% బయట విద్యార్థిను లకు ప్రవేశాల కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 8096691184,9642579305 నెంబర్లకు సంప్రదించాల న్నారు.

## కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ట్రాక్టర్ రివర్స్ పోటీలు

**యాలాల్ జూన్ 10 ప్రజా జ్యోతి :** ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని తన తండ్రి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ట్రాక్టర్ రివర్స్ పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పోటి నిర్వాహకులు పవన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు యాలాల మండలం చెన్నారం గ్రామంలో ఈ పోటీలను నిర్వహించనున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఈ పోటీలను నిర్వహించి గెలిచిన వారికి మొదటి, రెండవ బహుమతిగా క్యాష్ ప్రైస్ ను అందించడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్ ట్రాలీతో నిర్దేశించిన ప్రదేశం వరకు రివర్స్‌లో ఎవరైతే తక్కువ సమయంలో చేరుకుంటారో వారిని విజేతగా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఔత్సాహికులు పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున రైతు సోదరుడు, యువకులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**మోమిన్పేట్ జూన్ 10 (ప్రజా జ్యోతి) :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోన మొగులయ్య కుటుంబానికి ఆసరాగా ఉంటుందని గ్రామ యువకులు తల కొంత ఆర్థిక సహాయాన్ని సేకరించి వారి కుటుంబానికి పెద్దల సమక్షంలో అందించడం జరిగిందని అన్నారు మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎంకేపల్లి గ్రామానికి చెందిన కోన మొగులయ్య కుటుంబానికి 37, 700 రూపాయలను గ్రామములో సేకరించి వారి కుటుంబానికి అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యముతో బాధపడుతూ మృతి చెందిన మొగులయ్య గ్రామంలో పంచాయతీ లో ట్రాక్టర్ డ్రైవర్ విధులు నిర్వహించిన మొగులయ్య గ్రామంలో ప్రతి ఇంటినుంచి చెత్త సేకరించడం జరిగింది అని ఏదో ఒకవిధంగా గ్రామంలోని ప్రజలందరికీ ఉపయోగ పడిన మొగులయ్య అనారోగ్యానికి గురి అయి మరణించడం బాధాకరం అని ఆయనకు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు అని వారికి ఏ కష్టం వచ్చిన అందరం సహకరిస్తామని అన్నారు ఈ కార్య క్రమంలో పెంటయ్య రామయ్య కె మనెయ్య ఎల్లయ్య మల్లయ్య నర్సింలు సురేందర్ వినోద్ నర్సింలు శ్రీనివాస్ అనిల్ కిష్టయ్య దుర్గయ్య రవికుమార్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## పెంచిన బస్ ఛార్జీలు, స్టూడెంట్స్ పాస్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలి..

**– ఎస్ఎఫ్ఐ జిల్లా సహాక కార్యదర్శి సి.అనిల్**



**పరిగి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ యాజమాన్యం విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలను 20% పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ కమిటీ డిమాండ్ చేస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాక కార్యదర్శి సి.అనిల్ అన్నారు. ఇప్పటికే గతంలో పెంచిన బస్ ఛార్జీలు, స్టూడెంట్స్ పాస్ ఛార్జీలు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మళ్లీ 20% ఛార్జీలు పెంచి అమలు చేస్తే బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రధానంగా ఉన్నత విద్య కోసం బస్‌ను నమ్ముకున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందని మంగళవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే చాలా రూట్లలో విద్యార్థులు కోసం బస్సులు నడపడం లేదు. ఒక ప్రక్క బస్సులు సంఖ్య పెంచి, ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో ఛార్జీలు, బస్ పాసులు పెంచే ఆలోచన చేయడం దుర్మార్గపు చర్య అని తెలిపారు. తక్షణమే పాసుల ఛార్జీలు పెంపు ఆలోచనలు విరమించుకోవాలని లేనియెడల అన్ని డిపోల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తుందని అన్నారు.

## నాణ్యమైన విద్యకు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**– ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం**






**పరిగి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని, సుల్తానూర్ తాండలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పంట పొలాలకి వెళ్ళి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్థానికులతో కలిసి గ్రామంలో బాలుర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యను అందించడం, ప్రత్యేక తరగతులు, కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు, స్పోకెన్ ఇంగ్లీష్, భోధనోపకరణాలతో అర్థవంతమైన కృత్యాధార భోధన, ఎఫ్ ఎల్ ఎన్ విధానంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం, ఏఐ ఆధారంగా విద్యాబోధన, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుందన్నారు. కాబట్టి మీ పిల్లలు అందరినీ మన ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్, ఉపాధ్యాయులు మంచనపల్లి శ్రీనివాస్ విద్యార్థులు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## (1-12)వ తరగతుల ప్రభుత్వ పాఠశాలలకు కూడా నోటుబుక్కుల పంపిణీ

**– మండల విద్యాధికారి గోపాల్**



**పరిగి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం చే అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నోటు బుక్కులను పంపిణీ కార్యక్రమంలో భాగంగా పరిగి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రతి విద్యార్థికి కూడా నోటుబుక్కులను అందించారు. మండలంలోని 67 పాఠశాలలకు ప్రాథమిక ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల 5,673 ఉంది విద్యార్థులకు గాను 41,537 నోటు బుక్కులను ఇవ్వడం జరిగింది అని మండల విద్యాధికారి గోపాల్ తెలిపారు. ప్రాథమిక పాఠశాలలు సుల్తాన్ నగర్ అలాగే మల్కాయ్ పేట్ పాఠశాలలకు నోటు బుక్కులను పంపిణీ చేసినట్లు, పాఠశాలల వారిగా వారి సంఖ్యను బట్టి నోటుబుక్కులను ఇవ్వటం జరుగుతుందని మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు



**కొడంగల్ జూన్ 10 ప్రజాజ్యోతి :** భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. కొడంగల్ మండలం రావులపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్‌లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి బడిబాట కార్యక్రమం

**– ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం**

**– మోమిన్ పెట్ మండల విద్యాధికారి బి మల్లేశం**






**మోమిన్ పేట్ జూన్ 10 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పెట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మోమిన్పేట్ మండల విద్యాధికారి బి మల్లేశం పేర్కొన్నారు బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఈరోజు దుర్గం చెరువు గ్రామంలో ఇంటింటికి సర్వేలో ఉపాధ్యాయులతో పాటు మండల విద్యాధికారి డి మల్లేశం ప్రత్యేకంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి బి మల్లేశం సమక్షంలో గ్రామం నుంచి వివిధ ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జైన్ కావాలని అన్నారు ప్రభుత్వ బడులలో బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్యావంతులై పోటీ పరీక్షలలో నెగ్గిన నిష్ణాతులై న వాళ్లే బోధిస్తారని విద్యార్థుల చదువు విషయంలో ఉపాధ్యాయులు బాధ్యతతో ఉంటారని పి టీఎం సమావేశాలలో ఎప్పుడైనా సరే తమ పిల్లల చదువు విషయంలో ఉపాధ్యాయులను కలిసి అడగవచ్చు అని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ బోధిస్తారని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు రెండు జతల యూనిఫామ్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులకు విద్యార్థులను పంపించాలని తల్లిదండ్రులు విలువైన డబ్బులను ఆదా చేసుకోవా దాన్ని సూచించారు ఈ కార్యక్రమంలో వెల్చల్ ఉపాధ్యాయుల బృందం దుర్గం చెరువు ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి సుమలత శకుంతల సోయా బ్ ఉపాధ్యాయ బృందంబృందం అమ్మబడి కార్యక్రమాన్ని నిర్వహించిన అంగన్వాడీ టీచర్స్ మంగమ్మ రాములమ్మతదితరులు పాల్గొన్నారు

# పశువుల తలకాయతో మతాల మధ్య చిచ్చు పెట్టొద్దు

**– హిందువులను అవమానిస్తే ఊరుకోం – పశువు తలకాయ లభ్యంపై రూరల్ సీఐకి ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు**

**– మతాల మధ్య విభేదాలు పెట్టడం కోసమే ఇలాంటి చర్యలు – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్**




**తాండూర్ జూన్ 10 ప్రజాజ్యోతి :** తాండూరు పట్టణ శివారులోని బైపాస్ రోడ్డు మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న ఓ దేవాలయం వద్ద పశువు తలకాయను పెట్టి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ ఆవేదన వ్యక్తపరిచారు. దీంతో మంగళవారం రోజు తాండూర్ రూరల్ సీఐ కార్యాలయానికి వెళ్లిన బిజెపి నాయకులు పశువు తలకాయ వేసిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రశాంతంగా ఉన్న తాండూర్లో కావాలని కొందరు ఇలాంటి కార్యకలాపాలకు పాలు పడుతున్నారని గుర్తు చేశారు. సోదర భావంతో అన్ని పండుగలు ప్రశాంతంగా జరుపుకునేందుకు పోలీసులకు సహకరిస్తూ చట్టానికి లోబడి ఉంటే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం బాధాకరమన్నారు. అలాగే దారూర్ మండలం దోర్నాల అటవీ ప్రాంతం వద్ద పశువుల కళేబారులను నిలువచేసి నూనెలు తయారు చేస్తున్నట్లు ప్రజలు చర్చ నడుస్తుందని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చిన కావాలని కొందరు మతకలోలాలు సృష్టించేందుకు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా చేయడం తగదని హెచ్చరించారు. కావలిని పశువుల తలకాయను వేసి అల్లర్లు సృష్టించడం కోసమే ఇవన్నీ చేస్తున్నారని చెప్పారు. తాండూర్ ప్రాంతంలో స్నేహపూరితమైనటువంటి వాతావరణం కలిగించేలా ఉండాలని కోరుకున్నప్పటికీ ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకోమని హెచ్చరించారు. ముఖ్యంగా మైనార్టీల పండగలకు గోవులను బలిచ్చే సాంప్రదాయాన్ని రద్దుచేలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్రేశ్వర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మల్లేశం బిజెపి తాండూర్ మండల మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు, యాలాల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఆకుల శివకుమార్, బిజెపి నాయకుడు రజనీకాంత్ తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం




**కేశంపేట జూన్ 10 ప్రజాజ్యోతి ప్రతినిధి :** కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన కర్రే సత్యమ్మ కుటుంబానికి, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి రూ.5 వేలు, కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్ రూ. 5 వేలు, పవన్ కుమార్ రెడ్డి రూ.3 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి పాండు గౌడ్, ఎడ్మ హరికిషన్ రెడ్డి, తలసాని శ్యాంసుందర్ రెడ్డి, తిమ్మగళ్ల ఆంజనేయులు, తిమగల రామచంద్రయ్య, బోడ బాలలకిష్టయ్య, కర్రే లక్ష్మయ్య, కర్రె కృష్ణయ్య, గుర్రాల కృష్ణయ్య, గుర్రాల మల్లేష్, కర్రే రాజు, కర్రే కృష్ణయ్య, కర్రే పెద్ద కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**– చేవెళ్ల మండల నూతన కమిటీ ఎన్నిక – మండల కార్యదర్శిగా ఎం సత్తిరెడ్డి నియామకం**





**చేవెళ్ల జూన్ 10(ప్రజా జ్యోతి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో సిపిఐ పార్టీ చేవెళ్ల మండల మహాసభలను మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన అంబేద్కర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొన్నారు. అనంతరం సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై, మైనార్టీల పైన దాడులు పెరిగాయని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడా బడా పారిశ్రామికవేతలకు ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని మండిపడ్డారు. కేంద్రం అధికారంలోకి రాగానే విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి ప్రతి పౌరుని అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానన్న మోడీ 11 సంవత్సరాలు అయిన 11 రూపాయలు కూడా వేయలేని దుస్థితి నెలకొందని వాపోయారు. నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోడీ మోసం చేశారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న దానికనుగుణంగా ప్రజల యొక్క తలసరి ఆదాయం పెరగడం లేదన్నారు. రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ప్రజల కొనుగోలు శక్తి పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. హామీలు నెరవేరుస్తానని చెప్పి ఇప్పుడు ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రజలు చెల్లించే పనులు ఎక్కడ పోతున్నాయని ప్రశ్నించారు. చేవెళ్లలో 75 సర్వే నెంబర్లు రెండున్నర సంవత్సరాల నుండి భూ పోరాట కేంద్రంలో గుడిసెలు వేసుకున్న వాసులకు మౌలిక సదుపాయాలు మంచినీటి సౌకర్యం కరెంటు సౌకర్యం మొబైల్ టాయిలెట్స్ సౌకర్యం కల్పించి పట్టాలు ఇవ్వాలని లేదా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు.

**సిపిఐ పార్టీ చేవెళ్ల మండల కమిటీ ఎన్నిక :** చేవెళ్ల మండల మహాసభలో నూతన కమిటీని 27 మంది కౌన్సిల్ సభ్యులతో 11 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేవెళ్ల మండల కార్యదర్శిగా ఎం సత్తి రెడ్డిని సహాయ కార్యదర్శులుగా ఎండి ముక్బుల్, వడ్ల మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభు లింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుభాన్ రెడ్డి, ఎం సుధాకర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికెఎంయు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, ఎలీషా, కృష్ణ లలిత, మీనాక్షి, జయమ్మ, బాబురావు, పాపయ్య, వినోద, ఒగ్గు సత్యనారాయణ, కృష్ణ చారి, పోచయ్య, అంజిరెడ్డి, మల్లారెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు గ్రామాలలో నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**– ఎమ్మార్వో రవీందర్ – డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ ఆర్ ఐ గోవర్ధన్ గౌడ్**





**మోమిన్ పెట్ జూన్ 10 (ప్రజాజ్యోతి) :** రైతుల గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల్ ఎమ్మార్వో రవీందర్ డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని రామ్నాథ్ గుడిపల్లి గోవిందపురం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో రైతులకు భూములు రెవెన్యూ సంబంధించిన అవకతవకలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సును నిర్వహిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను అభ్యసించాలి





**మోమిన్ పెట్ జూన్ 10 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి మేము మీ పిల్లల్ని ప్రయోజకులను చేస్తాం. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బంగారు భవిష్యత్తు విద్యను అభ్యసించి ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలి ఎన్కతల జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ప్రభుప్రైవేటు పాఠశాలలకు ధీటుగా, ఉన్నతమైన విద్యా ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్నాయని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం రమేష్ జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం ప్రభు స్పష్టం చేశారు. మోమిన్పేట్ మండలం, ఎన్కతల ప్రభుత్వ పాఠశాల, యుపిఎస్, హరిజనవాడ స్కూల్ జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట' కార్యక్రమంలో భాగంగా వారు ఈ వ్యాఖ్యలుచేశారు.బడిబాట కార్యక్రమంలో భాగంగాహెచ్ ఎం గ్రామంలో ఎన్కతలలో ఇంటింటికి తిరుగుతూ, ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలతో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్‌తో పాటు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం కూడా అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యాబోధనతో పాటు, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామపెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## (గోప) ఆధ్వర్యంలో గౌడ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

- ప్రతి విద్యార్థి లక్ష్యం కోసం పట్టుదలతో చదవండి - తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చండి
- మహనీయులను ఆదర్శనంగా తీసుకోండి - ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ




జగిత్యాల టౌన్ జూన్ 10 (ప్రజా జ్యోతి): జగిత్యాల పట్టణంలోని (గోప) గౌడ ఆఫిసియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ విద్యార్థిని విద్యార్థులకు 2025 సంవత్సరం ప్రతిభ పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫేసర్ ప్రస్సన్న హరికృష్ణ హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థి లక్ష్యం కోసం పట్టుదలతో స్థిరత్వంతో కట్టుబడి చదువండి మహనీయులను ఆదర్శనంగా తీసుకోవాలని అని పేర్కొన్నారు. అనంతరం విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలు ప్రశంషా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, ప్రముఖ వ్యాపార వేత్త గుడాల రాజేష్ గౌడ్, ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, క్రైమ్ బ్రాంచ్ ఎస్సై కృష్ణ, రామ్మోహన్ గౌడ్, సల్లూరి రాజు గౌడ్, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్ల ఎల్లమ్మ తల్లి హుండీ లెక్కింపు

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 10, ప్రజా జ్యోతి:

మండలం లోని వెల్లుల్ల గ్రామము శ్రీ ఎల్లమ్మ దేవాలయం లో దేవాదాయ శాఖ వారి ఆధీనంలో తేదీ. మంగళవారం వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన




ఆదాయము 68117 రూపాయలు , అమ్మవారి హుండీలు విప్పి లెక్కించగా వచ్చిన ఆదాయము 14770 రూపాయలు వచ్చినది మొత్తము ఆదాయము 82887 రూపాయలు మిశ్రమ వెండి 10 గ్రాములు అమెరికా 9 డాలర్స్ వచ్చినది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజనల్ పరిశీలకులు ఎం. రాజ మొగిలి పర్యవేక్షణలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్ గుంటుక కేశవ్ మేత గంగవ్వ నర్సవ పాల్గొన్నారు, మెట్పల్లి పోలీస్ శాఖ వారు భక్తులకు ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య రాకుండా పర్యవేక్షణ చేసినారు అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఏ లాంటి ఇబ్బంది లేకుండా దేవాలయం నిర్వాహణ చేయనైనది అని దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపినారు.

## 'జనంసాక్షి' ఎడిటర్ పై కేసు..

### ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై దాడియే ..

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 10,ప్రజా జ్యోతి:

జనం సాక్షి పత్రిక ఎడిటర్ మహ్మద్ ముజీబుల్ రెహమాన్ పై నమోదు చేసిన కేసు ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై దాడిగా పరిగణించాల్సిందేనని ఆ కేసును వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజెయు)ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు అధ్యక్ష కార్యదర్శులు మంగళ వారం ఓ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఎవరికైనా వ్యతిరేకంగా వార్తలు రాస్తే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయాలే కానీ అక్రమంగా కేసులు నమోదు చేయటం ఎంతవరకు సమంజసమని వారు విమర్శించారు. పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో రెహమాన్ లేనప్పటికీ ఫ్యాక్టరీ యాజమాన్యం రెహమాన్ పై ఫిర్యాదు చేయడం, దానికి రాజోలి పోలీసులు కేసు నమోదు చేయడం కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమేనని, ప్రజా వ్యతిరేకతను జనంసాక్షి పత్రికలో ప్రచురించడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం తట్టుకోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడిందని వారు ఆరోపించారు. జనం సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును విరమించుకోకుంటే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని టీయూడబ్ల్యూజే (ఐజెయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు హెచ్చరించారు.

## మున్నూరు కాపు పటేల్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 10, ప్రజా జ్యోతి : పట్టణంలోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటెల్స్ సంక్షేమ సంఘం నూతన అధ్యకులు గా ఎన్నికైన సంగు గంగాధర్ ,ఉపాధ్యక్షులుగా వొల్లడపు లింబాద్రి ,పుప్పాల ఆత్మరాం, కోశాధికారిగా బొడ్ల రాజేందర్,లను సంఘ సభ్యులందరు కలిసిఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సంగు గంగాధర్ మాట్లాడుతూ ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు,అలాగే సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు



## చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
### ముగిసిన టెక్నికల్ టీచర్స్ కోర్సు

కరీంనగర్ బ్యూరో, జూన్ 10, (ప్రజాజ్యోతి) చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే ఎంచుకున్న రంగంలో విజయం సాధిస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో 42 రోజులుగా నిర్వహిస్తున్న టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్స్ ముగింపు కార్యక్రమం మంకమ్మ తోటలోని ప్రభుత్వ (ధన్గర్ వాడి) పాఠశాలలో మంగళవారం జరిగింది. టైలరింగ్, డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ విభాగాల్లో శిక్షణ పొందిన 769 మంది సిద్ధం చేసిన పలు రకాల ఆర్ట్ క్రాఫ్ట్, డ్రెస్ మెటీరియల్, పెయింటింగ్స్ తో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ తిలకించిన కలెక్టర్ శిక్షణ పొందిన వారి సృజనాత్మకతను అభినందించారు.అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లాలో కూడా ఉందని, 769 మంది శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న మెళకువలతో నైపుణ్యాన్ని కొనసాగించాలని అన్నారు. అంగన్వాడి, బాలసదన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన డ్రెస్ మెటీరియల్ కుట్టి ఇవ్వడం ద్వారా టైలరింగ్ లో నైపుణ్యం సాధించడంతో




పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయం చేసిన వాళ్లు కూడా అవుతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు కావలసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కూడా శిక్షణ పొందిన వారు తయారు చేయవచ్చని సూచించారు. ఆర్ట్ క్రాఫ్ట్ లో నైపుణ్యం ఉన్నవారు జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. నేటి రోజుల్లో చదువు మాత్రమే కాకుండా జీవన నైపుణ్యం తప్పనిసరిగా మారిందని అన్నారు. టెక్నికల్ రంగానికి ఎంతో విలువ ఉందని తెలిపారు.అనంతరం కోర్సును విజయవంతంగా పూర్తి చేసి ప్రతిభ చాటిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి.ఈ.ఓ ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, సూపరింటెండెంట్ నరసింహ స్వామి, ఏసీజీ సంధ్యారాణి, కోర్స్ డైరెక్టర్ రామస్వామి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, నాగేశ్వరరావు, ధన్గర్ వాడి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ప్రమోద, కేఎస్.అనంతాచార్య, గాజుల రవీందర్ పాల్గొన్నారు.

## 14,15 తేదీల్లో జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

సుల్తానాబాద్ జూన్ 10 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14,15 తేదీల్లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అండర్ 11,13,15,17,19, ఓపెన్ మెన్, ఉమెన్ విభాగాల్లో వయస్సులవారిగా ఈ పోటీలను నిర్వహించనున్నామన్నారు.35, 40, 45, 50, 55, 60, 65, 70,75 పై వయస్సు విభాగాల్లో సింగిల్స్,డబుల్ అంశాల్లో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించడంతోపాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులను ఎంపిక చేయనున్నామని పేర్కొన్నారు. ఈ పోటీలను రెండు రోజులపాటు గోదావరిఖని ఆర్ సి ఓ ఏ క్లబ్, సి ఈ



ఆర్ క్లబ్బుల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న జిల్లాలోని క్రీడాకారులు 13వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు 9396540067, 8328509690,9110565124 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. పోటీల్లో పాల్గొని క్రీడాకారులు వర్జినల్ ఆధార్ కార్డ్, జిరాక్స్ ఒక కాపీ వెంట తీసుకుని రావాలని అన్నారు.

## పర్వతారోహకుడికి అభినందన

కరీంనగర్ బ్యూరో, జూన్ 10, (ప్రజాజ్యోతి) తెలంగాణకు చెందిన యువ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం యశ్వంత్ జిల్లా కలెక్టర్ ను కలిసి తాను అధిరోహించిన మిజోరం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ఎత్తైన శిఖరాల ఫోటోలను కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా యశ్వంత్ ను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరింత ఎత్తైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారూ



## రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘాలు

### కొలనూర్ సింగిల్ విండో ఛైర్మన్ రామ్మోహన్ రావు

కోనరావుపేట: జూన్.10(ప్రజా జ్యోతి) రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘాలు తోడ్పటునందిస్తాయని




కొలనూర్ వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ సంకినేని రామ్మోహన్రావు అన్నారు సహకార సంఘం ద్వారా రైతులకు కర్షక మిత్ర ఎల్ టి లోన్లు మంజూరు చేశామని తెలిపారు లబ్ధిదారులైన రైతులు ఎర్రవెల్లి ఆనందం 5 లక్షలు ఆసరి తిరుపతి 4 లక్షలు బొద్దుల మల్లయ్య 5 లక్షలు జవ్వాజి శేఖర్ 4 లక్షలు కచ్చుకాయల సత్య 5 లక్షలు మొండయ్య 6 లక్షలు రాజ మల్లయ్య 5 లక్షలు 34 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండూరి రవీంద్రరావు కే డి సి సి బ్యాంక్ ఛైర్మన్ ల సహకారంతో రైతులకు రుణాలు రుణమాఫీ వంటితో పాటు సొసైటీ ద్వారా వచ్చే పథకాలను రైతులకు అందజేస్తామన్నారు రైతుల సంక్షేమం కోసం సొసైటీ కృషి చేస్తుందని అన్నారు రైతులు సకలంలో రుణాలను చెల్లించి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొలనూర్ పరిధిలో ఉన్నటువంటి రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ఛైర్మన్ కాశావేని మహేష్ డైరెక్టర్లు గోపాడి జ్యోతి కాసారపు శ్రీనివాస్ జలగం సాయికిరణ్ జవ్వాజి దేవయ్య గరుగుల నాగిరెడ్డి ఉన్నారు

## నగునూర్ పెరిక సంఘం అధ్యక్షుడిగా ఇట్టినేని రమేష్

కరీంనగర్ రూరల్,జూన్ 10 ,ప్రజాజ్యోతి: నగునూర్ పెరిక(పురగిరి క్షత్రియ)కుల సంఘం అధ్యక్షుడిగా ఇట్టినేని రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,మంగళవారం నగునూరు పెరిక సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడుగా ఇట్టినేని రమేష్,గౌరవ అధ్యక్షులుగా కందుల నరేందర్,ఉపాధ్యక్షులుగా కోట మునిరాజ్,ప్రధాన కార్యదర్శిగా కోట మల్లయ్య,కార్యదర్శిగా కోట కనకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా అధ్యక్షుడు ఇట్టినేని రమేష్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.పెరికల అభివృద్ధి కోసం అను నిత్యం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు,



## ఒక మార్పు - అభివృద్ధికి మలుపు

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 10, ప్రజా జ్యోతి :

పట్టణములో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పట్టణంలోని 12వ వార్డులో మెయిన్ డ్రైనేజ్ పారిశుద్ధ్య పనులను పరిశీలించి, 22వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన



చెత్త గురించి 100 రోజుల ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ, మెట్పల్లి పట్టణంలోని 12వ వార్డులో మెయిన్ డ్రైనేజ్ పారిశుద్ధ్య పనులను జెసిబి, పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా చేపట్టడం జరిగిందని తెలిపినారు. 22వ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన చేసి తడి పొడి హానికరముల చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని, వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీ ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. పట్టణమును చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపినారు.

## అధ్వాన దారులు.. ఎన్నాళ్లీ అవస్థలు..?

బీర్ పూర్, జూన్ 10,( ప్రజాజ్యోతి) బీర్ పూర్ మండలం కొల్వాయి-చిన్నకొల్వాయి గ్రామాల



మధ్య అరేపెల్లి గ్రామానికి వెళ్లే తారు రోడ్డు పరిస్థితి అధ్వానంగా తయారైంది. చిన్న పాటి వర్షాలకు రోడ్డు చిత్తడిగా మారుతుంది. తారు రోడ్డుపై గోదావరి నుంచి ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లు తరచూ వెళ్తుండడం, రోడ్డు నిర్వాహణ సరిగా లేకపోవడంతోతారు రోడ్డు పొడుగునా అడుగడుగునా గుంతలమయంగా మారింది. దీంతో రోడ్డుపై నీరు నిలిచి వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. తారు రోడ్డు వేసినప్పటి నుంచి ఇప్పటి వరకు బీటీ వేయకపోవడంతో పరిస్థితి దయ నీయంగా మారింది. అధికారులు దృష్టిసారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు



జగిత్యాల, జూన్ 10,(ప్రజాజ్యోతి) జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు.నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు చేయడానికి స్మశానవాటిక కు స్థలం కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రాన్ని అందజేసిన డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాల కల్పన విషయాన్ని ముఖ్యమంత్రి,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని,తన వంతుగా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని,ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ధాత్రిక నరేందర్, రామగిరి రమేష్ బొల్లారం స్వామి విజయ శ్రీను,పద్మ ,అజార్, రవికుమార్, శివాజీ కమలాకర్, కృష్ణ, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం తయారు చేయాలి

కరీంనగర్ బ్యూరో, జూన్ 10,(ప్రజాజ్యోతి)

ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వంట చేసే సిబ్బందికి సూచించారు.
జిల్లాలోని అన్ని కేజీబీవీలు, బాలికల రెసిడెన్షియల్ హాస్టళ్లలో వంట చేసే 90 మంది సిబ్బందికి రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై సిబ్బంది వంట చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. శిక్షణలో భాగంగా వంట సిబ్బంది తయారుచేసిన భోజనాన్ని రుచి చూశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట సిబ్బంది వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తూ వంటగది పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వంట చేసేందుకు పరిశుభ్రమైన నీరు వాడాలని, నాణ్యతతో కూడిన భోజనం తయారు చేయాలని అన్నారు. డైట్ మెనూలో పేర్కొన్న విధంగా వివిధ రకాల పిండి వంటలు, పలహారం వంటివి రుచికరంగా చేయాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రకారం వంట చేయాలని సూచించారు. కేజీబీవీలలో స్థలం ఉన్నందున వంటకు ఉపయోగకరమైన కరివేపా వంటి మొక్కలు నాటాలని, స్వీట్ పొటాటో వంటి పాదులు వేయాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేశ్వరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై ఎన్.జీ.వో లతో డి.ఎం.హెచ్. ఓ. సమీక్షా సమావేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మంగళవారం ఉదయం ఐ.డి.వో.సి లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ' జిల్లాలోని ఎన్.జి. వో.లకు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశం జిల్లా అదనపు డి.ఎం.హెచ్.ఓ.( ఎయిడ్స్ అండ్ లెప్రసీ ) డా . వెంకటరమణ అధ్యక్షతన ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిథిగా పాల్గొని హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి గురించి, ప్రజల్లో కల్పించాల్సిన అవగాహన గురించి పునశ్చరణ చేశారు. హెచ్ఐవి అంటే హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్. హెచ్ఐవి రోగనిరోధక వ్యవస్థలోని కణాలకు సోకి వాటిని నాశనం చేస్తుంది, దీని వలన ఇతర వ్యాధులతో పోరాడటం కష్టమవుతుంది. హెచ్ఐవి రోగనిరోధక వ్యవస్థను తీవ్రంగా బలహీనపరిచినప్పుడు, అది అక్వైర్డ్ ఇమ్యునో డెఫిషియెన్సీ సిండ్రోమ్ (ఎయిడ్స్) కు దారితీస్తుంది. హెచ్ఐవి సంక్రమణలో చివరి మరియు అత్యంత తీవ్రమైన దశ ఎయిడ్స్ . ఎయిడ్స్ వున్నవారిలో తెల్ల రక్త కణాల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది.

సరైన చికిత్స అందించకపోతే, హెచ్ఐవి ఇన్ఫెక్షన్లు దాదాపు 10 సంవత్సరాలలో ఎయిడ్స్ గా మారుతాయి. రోగనిరోధక వ్యవస్థ తీవ్రంగా బలహీనపడినప్పుడు హెచ్ఐవి సంక్రమణ ఫలితంగా సంభవించే ఒక పరిస్థితిని ఎయిడ్స్ అంటారు. హెచ్ఐవి సోకకపోతే ఎయిడ్స్ రాదు. అలాగే హెచ్ఐవి వున్న ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ కు చేరుకోలేరు. కానీ చికిత్స లేకుండా, హెచ్ఐవి తో నివసించే దాదాపు అందరూ ఎయిడ్స్ కు చేరుకుంటారు. హెచ్ఐవి రోగనిరోధక వ్యవస్థలోని సి డి 4 కణాలు లేదా సహాయక టి కణాలకు సోకి వాటిని నాశనం చేస్తుంది. దీనివల్ల తెల్ల రక్త కణాల సంఖ్య తగ్గుతుంది.

కావున అనారోగ్యం విపరీతంగా పెరుగుతుంది. హెచ్ఐవి మొదట్లో ఫ్లూ లాంటి లక్షణాలతో




అనారోగ్యంగా అనిపిస్తుంది. తరువాత అది శరీరంలో చాలా కాలం పాటు గుర్తించదగిన లక్షణాలను కలిగించకుండా దాగి ఉంటుంది. ఆ సమయంలో, ఇది నెమ్మదిగా టి -కణాలను నాశనం చేస్తుంది. టి కణాలు చాలా తక్కువగా వున్నప్పుడు రోగనిరోధక వ్యవస్థ పూర్తిగా బలహీనపడిపోయి హెచ్ఐవి ఎయిడ్స్ గా అభివృద్ధి చెందుతుంది. హెచ్ఐవి కొంతమందికి మాత్రమే సోకుతుందనేది ఒక అపోహ. వైరస్ బారిన పడితే ఎవరికైనా హెచ్ఐవి రావచ్చు. స్వలింగ సంపర్కులు, ద్విలింగ సంపర్కులు, పురుషులతో లైంగిక సంబంధం కలిగి వున్న పురుషులకు ఎటువంటి లక్షణాలు లేకుండానే హెచ్ఐవి రావచ్చు. అందుకే అనారోగ్యంగా అనిపించకపోయినా పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ఎయిడ్స్ వల్ల వేగంగా బరువు తగ్గడం, తీవ్ర అలసట, నోరు లేదా జననేంద్రియాల పూత, జ్వరం , రాత్రిపూట చెమటలు పట్టడం చర్మం రంగు మారడం, నోటి పుండ్లు ఏర్పడుతాయి. ఎయిడ్స్ తో నివసించే వ్యక్తులలో ఇతర అనారోగ్యాలు, క్యాన్సర్లు తరచుగా సంభవిస్తాయి. హెచ్ఐవి మూడు దశలను కలిగి ఉంటుంది. మొదటి దశ కొంతమందికి హెచ్ఐవి సోకిన ఒకటి లేదా రెండు నెలల తర్వాత ఫ్లూ లాంటి లక్షణాలు వస్తాయి. ఈ లక్షణాలు తరచుగా ఒక వారం నుండి ఒక నెలలోపు తగ్గిపోతాయి. రెండవ దశ దీర్ఘకాలిక దశ. క్లినికల్ జాప్యం తీవ్రమైన దశ తర్వాత, అనారోగ్యం అనిపించకుండా చాలా సంవత్సరాలు హెచ్ఐవి ఉండవచ్చు. ఈ దశలో ఇతరులకు హెచ్ఐవి వ్యాప్తి చేస్తరు. ఈ దశను విండో పీరియడ్ అని కూడా అంటారు. మూడవ దశ ఎయిడ్స్ అనేది హెచ్ఐవి సంక్రమణలో అత్యంత తీవ్రమైన దశ. ఈ దశలో, హెచ్ఐవి రోగనిరోధక శక్తిని తీవ్రంగా బలహీనపరుస్తుంది మరియు అవకాశవాద ఇన్ఫెక్షన్ల వల్ల అనారోగ్యానికి గురిచేసే అవకాశం చాలా ఎక్కువ. హెచ్.ఐ.వి ,ఎయిడ్స్ ను ప్రజల్లో అవగాహనా కల్పించడం ద్వారా నివారించవచ్చు. అపరిచితులతో లైంగిక సంబందాలకు దూరంగా వుండడం, తప్పనిసరిగా కండోమ్ ఉపయోగించడం, వ్యక్తిగత కారణాల వల్లనే సోకుతుంది కాబట్టి వ్యక్తులు సరైన అవగాహనా కలిగి వుండడం చాలా ముఖ్యం. మీరు ప్రేమించే వారి ఆరోగ్యం కొరకు, మీ కొరకు జాగ్రత్త వహించండి' అని ప్రజలకు స్పష్టంగా చెప్పాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి దా. బి. కళావతి బాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.వో డా. సైదులు, ప్రోగ్రాం అధికారులు డా. చందు నాయక్, డా. సి.బిందుశ్రీ ,డా. పి. రామారావు,డెమో సుబ్రహ్మణ్యం, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ ( ప్రిసన్స్ అండ్ ఓ.సి.ఎస్.ఇంటర్వెన్షన్ )వినోద్ సంగం, డిప్యూటి డెమో సాంబశివరెడ్డి, డి.పి.వో (ఎన్.హెచ్.ఎం.) దుర్గ, స్వచ్ఛంద సేవా సంస్థల మేనేజర్లు హలీం,ఏ. శంకర్, వై.ఆర్.జి. కేర్ లింక్ వర్కర్స్ స్కీం డి.ఆర్.పి. శివయ్య, జిల్లా ఏయిడ్స్ నివారణ మరియు నియంత్రం సిబ్బంది సి. సత్యకుమార్,ఎం.నాగయ్య, మహమూద్ అలీ, వీరయ్య, రామకృష్ణ, ప్రిజన్స్ అండ్ ఓ.సి.ఎస్. జిల్లా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సాయి కుమార్, జాగృతి సంస్థ డైరెక్టర్ కుముదిని, లింక్ వర్కర్స్ స్కీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్లినికల్ శిక్షణ కొరకు జూన్ 21లోగా దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి, జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 21లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దివ్యాంగులు సహాయ ఉపకరణముల కొరకు ఈ నెల 18 లోగా దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులు 2024-2025 సంవత్సరమునకు గాను శారీరక వైకల్యము, బధిరులు, అంధులకు సహాయార్థం రెట్రోఫిట్టెడ్ మోటరైడ్ వెహికిల్స్, బ్యాటరీ వీల్చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్, బ్యాటరీ మిని ట్రేడింగ్ ఆటో వెహికిల్స్, హైబ్రిడ్ వీల్చైర్స్ ఆటాచ్మెంట్ ం వీల్చైర్స్, ల్యాప్టాప్స్, ట్యాబ్స్, 5జీ స్మార్ట్ ఫోన్స్, మూడు చక్రముల ట్రై సైకిల్స్, సాధారణ వీల్చైర్స్, చంక కర్రలు, చేతి కర్రలు, హియరింగ్ ఎయిడ్స్ సంబంధించిన సహాయ ఉపకరణముల పంపిణీ కొరకు
%https://tsobmms.cgg.gov.in%/
ప్రభుత్వ వెబ్సైట్ నందు ఈ నెల 18 వరకు సంబంధిత అన్ని ధృవపత్రములతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకొన్న ఆన్లైన్ ధరఖాస్తు ఫారము, ఇతర ధృవపత్రములు జతపరిచి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయము, రూం నెంబర్ ఎస్- 31, కలెక్టరేట్, ఖమ్మం నందు సమర్పించాలని సంక్షేమ అధికారి అన్నారు. జిల్లాలోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరములకు జిల్లా సంక్షేమ అధికారి, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము, (కలెక్టరేట్), వి.వి.పాలెం, ఖమ్మం నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా నందమూరి జన్మదిన వేడుకలు.

సత్తుపల్లి జూన్10(ప్రజా జ్యోతి).

నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను మున్సిపల్ మాజీ చైర్మెన్



ఆధ్వర్యంలో స్థానిక రింగ్ సెంటర్ లో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మట్టా ప్రసాద్,నాని,వల్లభనేని పవన్,చాంద్ పాషా,పర్వతనేని వేణు,శ్రీనివాసరావు,రఘు, జిన్ని,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర పాలక సమస్త పరిధిలో ఉన్న పశు వైద్యశాలను సందర్శించిన ఏ సి ఎల్ బి ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ డాక్టర్ శ్రీజ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని పశు వైద్యశాల మౌలిక సదుపాయాలను మరింత



అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా (%బూజూదీ%) డా. శ్రీజ ఇన్ఛార్జి కమిషనర్ మంగళవారం ఇంజినీరింగ్ అధికారులతో తో కలిసి పశు వైద్యశాల ప్రాంగణాన్ని సందర్శించారు. కాల్వ నిర్మాణం,లోపల డ్రైనేజీ ఏర్పాటు పశు వైద్యశాల ప్రధాన ద్వారముందు నిల్వ నీరు లేకుండా కొత్త కాల్వ నిర్మించాలని,ఆసుపత్రి ఆవరణలోని నీటి నిల్వను వేరే దిశగా మళ్లించే అంతర్గత డ్రైనేజీ లైన్లు వేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ పనుల వల్ల వర్షాల సమయంలో నీరు నిల్చి ఉండే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. జంతువులు మరియు మనుషులు సులభంగా వెళ్లేలా రోడ్డు అభివృద్ధి జంతువులు రాటానికి, మనుషులురాటానికి వీలుగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని పశువులు, మనుషులు రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా వచ్చి పోయేలా నిర్మాణం చేపట్టాలని అన్నారు. పెట్ రూమ్లో ఆధునిక సదుపాయాలు పెట్స్ చికిత్స కోసం ప్రత్యేకంగా ఉన్న పెట్ రూమ్ లోహైస్పీడ్ ఫ్యాన్లు, ఎల్ఈడి లైట్లు, తగిన సంఖ్యలో టేబుల్స్, స్టీల్ స్టూల్స్ ఏర్పాటు చేయాలి. శుభ్రత, పారిశుధ్య ప్రమాణాలను కాపాడేందుకు రోజువారీ పర్యవేక్షణ కేటాయించాలి. అని తెలియజేస్తూ ఇంకేమైనా వసతులు కావాలంటే వెనువెంటనే మాకు తెలియజేయాలని" అని కమిషనర్ డాక్టర్లను కోరారు. ఈ సదుపాయాలని సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మామిల్లగూడెం 49వ డివిజన్లో డ్రైనేజ్ ప్రాబ్లం వల్ల చాలా రోజుల నుంచి ఇబ్బంది పడుతున్నామని అర్జీ పెట్టగా ఈరోజు అట్టి ప్రదేశాన్ని సందర్శించి ఆ సమస్య ఏంటో తెలుసుకొని ఆ సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజా పాలనలో వచ్చినటువంటి కంప్లైంట్స్ కి తక్షణమే స్పందించిన మున్సిపల్ అధికారులు

2025 జూన్ 9 సోమవారం జరిగినటువంటి ప్రజాపాలనలో 16 డివిజన్ నుంచి అజ్జిదారులు 16వ డివిజన్ బృందావనంలో రెండు వెంచర్ల కలుపుతూ రాకపోకలు



వీలుగా ఉండే రోడ్డులో కాలువ తీసి వెళ్లడానికి వీలు లేకుండా ఉన్నది. అని కంప్లైంట్ రాగా తక్షణమే స్పందించిన కమిషనర్ ఆ సమస్య ఏంటో చూడాలని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆదేశాలు ఇవ్వగా స్పందించి మంగళవారం ఆ రెండు వెంచర్స్ మధ్యలో తీసినటువంటి కాలువను పూడ్చి రాకపోకలకు అనువుగా చేయడం జరిగినది. అదేవిధంగా అర్జీదారుడు 54 డివిజన్లో రోడ్డు ఆక్రమించి షెడ్ నిర్మించారని కంప్లైంట్ రాగా స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు అట్టి షెడ్ ని తొలగించిన అధికారులు.

## బ్రిడ్జి వద్ద సిల్ట్ తొలగింపు

ఇల్లందు, జూన్ 10, ప్రజాజ్యోతి:

100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ ఆదేశాల మేరకు మంగళవారం 2వ వార్డు సత్యనారాయణపురం బ్రిడ్జి వద్ద జెసిబితో సిల్ట్ ను తొలగించారు. ఈ కార్యక్రమం శానిటేషన్ ఇన్స్పెక్టర్ లాల్య, మాజీ వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నవీకరించిన సిలబస్ తో అంగన్వాడి కేంద్రాల్లో విద్య బోధన.

కల్లూరు జూన్10(ప్రజా జ్యోతి)

నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్యా సిలబస్ తో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబోధన జరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు. మంగళవారం సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో కల్లూరు 6 అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట



అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మామిడి తోరణాలు,బెలూన్స్,పూల తో అంగన్వాడి కేంద్రాలను ఆకర్షణీయంగా అలంకరించి కేంద్రం పరిధిలోని చిన్నారులు, గ్రామ పెద్దలు,తల్లిదండ్రుల సమక్షంలో పండుగ వాతావరణంలో నిర్వహించారు. సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ 30 నెలలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతిలో విద్యాబోధన నిర్వహించడానికి శ్రీకారం చుట్టామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు.ఏ సి డి పి ఓ రత్తమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో విద్యాబోధన నిర్వహిస్తున్నామన్నారు. చిన్నారులకు క్రమశిక్షణతో విద్యాబోధన, , పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం చిన్నారులతో తల్లిదండ్రులు సెల్ఫీ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సఫియా బేగం, ఆయా లీల, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలని!

## వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టాన్ని అమలు చేయాలి!

పాల్వం(రూరల్), జూన్ 10,ప్రజా జ్యోతి:

అఖిలభారత ఐక్య రైతు సంఘం పాల్వంచ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ మండల తాసిల్దార్కి వివిధ డిమాండ్లతో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రంలో ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువులు విత్తనాలు పురుగుమందులు వ్యవసాయ పరికరాలు,వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని,పాత రుణాలు మాఫీ చేయాలని,రైతు భరోసా కౌలు,పోడు భూములకు,కూడా అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. అదేవిధంగా గత సీజన్ నాటి పెండింగ్ సన్న ధాన్యం బోనస్ ను వెంటనే చెల్లించాలని,స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీసం మద్దతు ధరలు నిర్ణయించి,ఎం ఎస్ పి చట్టబద్ధత కల్పించాలని అన్నారు. సమగ్ర పంటల బీమా చట్టాన్ని వెంటనే అమలు చేయాలని,నకిలీ విత్తనాలను అరికట్టాలని, రైతులందరికీ సరిపడినన్ని విత్తనాలు ఎరువులు సకాలములో ఇవ్వాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీల ద్వారా ఉచితంగా సరఫరా చేయాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చిన వెంటనే రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని, అధికారాంలోకి వచ్చి ఇప్పటికీ 18 నెలలు కావస్తున్న రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అసంపూర్తిగా చేశారన్నారు. తక్షణమే రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి,కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు రైతులందరికీ రైతు భరోసా ఇప్పటికి వేయలేదని వెంటనే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా



విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని నకిలీ విత్తనాలతో రైతులకు మోసం చేసే కంపెనీలు నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయించే వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాయబారం వెంకటేశ్వర్లు,నకిరికంటి నాగేశ్వరరావు,యర్రగొర్ల రామారావు,టీ యూ సి ఈ జిల్లా నాయకులు,వేల్పుల రమేష్,గోనెల రమేష్,కుంజా భాస్కర్ మడకం ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

టేకులపల్లి,జూన్10, ప్రజాజ్యోతి:

మండలంలోని విత్తన దుకాణాలలో వ్యవసాయ టాస్క్ ఫోర్స్ ఏడిఏ నరసింహారావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. టేకులపల్లి,కోయగూడెం గ్రామం లోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతి లేని విత్తనాలు ఏమైనా నిలువ ఉన్నాయో లేదో అని సోదాలు చేశారు. విత్తన లైసెన్స్ లు ఉన్నాయోలేదో,ఉంటే గడువు ఉందో లేదో సరి చూశారు. విత్తన డీలర్స్ అందరూ కూడా తప్పకుండా ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే అమ్మాలని, నాణ్యమైన విత్తనాలను. అనుమతి లేని విత్తనాలు ఏమి లభించ లేదని, కానీ ఇలాంటి తనిఖీలు మునుముందు మరిన్ని చేస్తామని, రైతులు అనుమతి లేని విత్తనాలు కొన వద్దని,అనుమతిలేని విత్తనాలు అమ్మేవారి వివరాలు పోలీసులకు వ్యవసాయ అధికారులకు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం

టేకులపల్లి,జూన్10, ప్రజాజ్యోతి:

మండలంలోని సెక్టర్ బొమ్మనపల్లి 2, సులానగర్ సెక్టర్ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట, బడిబాట కార్యక్రమం టేకులపల్లి ప్రాజెక్టు సిడిపిఓ మంగతార ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు బడి బాట కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. మూడు సంవత్సరాల నిండిన పిల్లలను,నాలుగు సంవత్సరాల నిండిన పిల్లలను అంగనవాడి కేంద్రాలలో జాయినింగ్ చేసుకుంటామని వారు తెలిపారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను గవర్నమెంట్ స్కూల్ లలో చేర్పిస్తామని వారు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో నర్సరీ ఎల్కేజీ, యూకేజీ లకు గాను ఇంగ్లీష్ మీడియం వర్క్ బుక్స్ అందుబాటులో ఉన్నాయని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కే. యశోదమ్మ ,హెల్త్ డిపార్ట్మెంట్ సిహెచ్ఓ డి హారిక , అంగనవాడి టీచర్స్ ఎన్. విజయలక్ష్మి ,డి. విజయ ,హెల్పర్స్ లక్ష్మి, సుజాత, తల్లులు, కిషోర్ బాలికలు,పిల్లలు మదర్స్ కమిటీ వాళ్లు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీల పాంప్లెట్స్ ఆవిష్కరణ

ఇల్లందు, జూన్ 10, ప్రజాజ్యోతి:

డాన్స్ మాస్టర్లు బాల, సాయి ల జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 14న జెకె కాలనీలోని సిఈఆర్ క్లబ్ లో జరగనున్న 2 తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీల పాంప్లేట్స్ ను మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి ఎన్. చంద్రభాను చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డిఎస్పి లు మాట్లాడుతూ తన తోటి డాన్స్ మాస్టర్ల జ్ఞాపకార్థం డాన్స్ మాస్టర్లు కదారి వెంకటేష్, అరుణ్ కుమార్ లు 2 తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రస్తుత సమాజంలో యువత వారి సొంత తెలివితేటలతో ఎదగాలని కోరారు. యువత చెడు వ్యాసనాలకు బానిక కాకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. యువత గంజాయి, మాదాక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని కోరారు. కాగా ఈ డాన్స్ పోటీలకు ఢీ విన్నర్ జాను లిరి ముఖ్య అతిథిగా వస్తుందని నిర్వాహకులు కదారి వెంకటేష్, అరుణ్ కుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ. డానియల్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఈసం. లక్ష్మణ్, డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి

- సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలి
- జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చూడాలి
- టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు

కామారెడ్డి (ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని కామారెడ్డి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఖండించారు. మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా జయింట్




కలెక్టర్ ( రెవెన్యూ ) విక్టర్ , జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి ఛానల్ జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాసరావుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీనివాసరావుని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాలలో, దేశంలో ఎక్కడైనా జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. జర్నలిస్టుల రక్షణకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తయారుచేసి వాటిని అమలు చేసే విధంగా పోలీస్, రెవెన్యూ శాఖలను ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు కృష్ణమూర్తి, డాకూరి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాములు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ కే దశరథ్, ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, జె. తిరుపతిరెడ్డి, బీసు రాకేష్, సంయుక్త కార్యదర్శి సుంకరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 30 వరకు జిల్లాలో రేషన్ బియ్యం పంపిణీ

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్, జూన్ 10(ప్రజా జ్యోతి: నాగర్ కర్నూల్ జిల్లాలోని రేషన్ కార్డుదారులు తమ రేషన్ తీసుకునేందుకు గడువు



జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా పంపిణీ సన్న బియ్యం జూన్ మాసంలో మూడు నెలలకోసారి పంపిణీ చేస్తున్నందున జూన్ 30 వరకు తమకు కేటాయించిన బియ్యంను పొందవచ్చని,లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందకుండా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ఉన్న రేషన్ కార్డుదారులకు ఇప్పటికే 558 రేషన్ షాపులకు గాను 425 రేషన్ షాపులకు రేషన్ బియ్యం పంపిణీ చేశామని,రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటన ద్వారా కోరారు.

## ప్రజలకు అసంతృప్తి లేకుండా బియ్యం సరఫరా చెయ్యాలి

### -జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్
### -రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నాగర్ కర్నూల్, జూన్ 10ప్రజా జ్యోతి

చౌక ధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సన్న బియ్యాన్ని పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు అందిస్తున్న సన్నబియ్యాన్ని



మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తెల్కపల్లి మండల కేంద్రంలోని రాకొండా గ్రామంలోని 15వ,నెంబర్ చౌకధర దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించి ఈపాస్ డివైస్‌లో కొత్తగా అమలులోకి వచ్చిన సాఫ్ట్ వేర్ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలలో అసంతృప్తి లేకుండా,సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని,ప్రజలకు అందుతున్న రేషన్ సేవలపై వారు సంతృప్తిగా ఉన్నారా లేదా అనే అంశంపై ఫీల్డ్ లెవెల్ లో 'గ్రౌండ్ రియాలిటీ' ని స్వయంగా జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు.రేషన్ షాపులో స్టాక్ రిజిస్టర్ నిర్వహణ,స్టాక్ వివరాలు ప్రదర్శించే బోర్డులు,బయోమెట్రిక్ ఈపాస్ యంత్రాల పనితీరు,రిజిస్టర్ ప్రకారం ఓపెనింగ్, క్లోజింగ్ బ్యాలెన్స్ సరిగ్గా ఉన్నాయా లేదా అనే వివరాలపై జిల్లా కలెక్టర్ ఆరాతీశారు.దుకాణంలో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు, వారు ఎలాంటి సేవలు పొందుతున్నారు అనే విషయాలను కలెక్టర్ అక్కడి అధికారులతో, డీలర్లతో మాట్లాడి తెలుసుకున్నారు.గ్రామంలో ఉన్న 650 మంది రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం ఒకేసారి అందించగలుగుతున్నారా అనే అంశంపైనా ప్రశ్నించారు.బియ్యం నాణ్యత, సరఫరా తీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని, లబ్ధిదారులకు పారదర్శక విధానంలో,సకాలంలో నాణ్యమైన సన్నబియ్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## నరసింహస్వామి సేవలో మంత్రి అడ్లూరి

ధర్మపురి,జూన్10(ప్రజాజ్యోతి): మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తనకు రెండు కళ్లు అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చెప్పారు. శ్రీధర్ బాబు, జీవన్ రెడ్డి సహాయ సహకారాలతోనే తాను ఇంతటి వాడిని అయ్యాను అని తెలిపారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దయతో ప్రజలకు సేవ చేసే భాగ్యం తనకు వచ్చిందని, తప్పకుండా ప్రజలకు సేవ చేస్తా అన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి దక్కిన విషయం తెలిసిందే. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ... 'మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నాకు రెండు కళ్లు. వారి ఇద్దరి సహాయ సహకారాలతోనే నేను ఇంతటి వాడిని అయ్యాను. ఒక సామాన్య కార్యకర్తను అయిన నేను ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దయతో, ధర్మపురి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే, విప్, మంత్రిని అయ్యాను. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దయతో ప్రజలకు సేవ చేసే భాగ్యం వచ్చింది, తప్పకుండా ప్రజలకు సేవ చేస్తా.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నాయకులకు పాలాభిషేకం

### -సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ , ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

అనంతగిరి, జూన్, 10(ప్రజా జ్యోతి): అనంతగిరి మండలం కేంద్రంలో



మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రాష్ట్రమంత్రి వర్గంలో స్థానం కల్పించడం పట్ల ముదిరాజ్ కులస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న ఆధ్వర్యంలో మరియు కుల పెద్దల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు కెప్టెన్ శ్రీ నల మాధ ఉత్తమ కుమార్ రెడ్డి మరియు కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగిందని తెలిపారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రిని చేయడంతో ముదిరాజ్ సంక్షేమశాఖ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజ్ కులానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రిని చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు అని అన్నారు అదేవిధంగా బిసి,యస్సి, ఎస్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ఆయా వర్గాల ఎమ్మెల్యేలను రాష్ట్ర మంత్రి వర్గంలో తిసుకోవడం వెనుకబడిన కులాలకు చేయడం ఒక్కకాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి నిరూపితం అయిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రివర్యులు ఎమ్మెల్యే కు ధన్యవాదములు తెలిపారు. 6 గ్యారెంటీ పథకాల అమలుతో రేవంత్ రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఇదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్



జాతికి అన్ని విధాల అండగా ఉంటూ ముదిరాజుల అభ్యున్నతకు కృషి చేస్తున్న అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులకు మండల ముదిరాజ్ సంఘం తరఫునుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో అనంతగిరి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చాపల నాగేంద్ర, గాదె వీరనాగులు, కంటు విజయ్,గాదె వెంకన్న, కంటూ నాగేశ్వరరావు, కంటూ వేణు,జెర్రిపోతుల నాగేశ్వరరావు, చేపల వీరయ్య, లింగయ్య,బోయిన వెంకటేష్, చిదుముల నవీన్, గాదె వీరయ్య,గూడపురి పున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినెల చివరి శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి:ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

### ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి
### ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

గద్వాల జూన్10(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివర పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్







బక్కి వెంకటయ్య అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు,రెవెన్యూ అధికారులు,ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి,సంక్షేమ శాఖల అధికారులు,కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి,భూ సమస్యలు,ఎస్సీ,ఎస్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు,ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో దళితలపై అణిచివేత,అసమానత్వం,అట్రాసిటీ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కమిషన్ నిరంతరం పనిచేస్తోందని చైర్మన్ వెల్లడించారు.జిల్లాలో పెండింగ్ గా ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు.అన్ని రకాల పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రెండు గ్లాస్ ల పద్ధతి,కుల వివక్ష ఉన్నందున విచారం వ్యక్తం చేశారు.ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివర శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. అందుకు ఎస్ఐలు,తహసీల్దార్లు సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రత్యేకంగా రాయపురం గ్రామంలో వివక్ష ఎక్కువగా ఉన్నందున ఆర్డీఓ,డీఎస్పీ లు చొరవ చూపి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం,రాజీవ్ యువ వికాసం పథకాలలో ఎస్సీ,ఎస్టీ కోటా పూర్తి స్థాయిలో ఖచ్చితంగా అమలు పరచాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా వారికే కేటాయించాలని,నిధులు పక్కదారి పడకుండా చూడాలని తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎథనాల్ ఫ్యాక్టరీ ఘటనపై నివేదికను కమిషన్‌కు సమర్పించాలని, ఎవరికీ అన్యాయం జరగకూడదని ఆదేశించారు.ఎస్సి,ఎస్టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని,కులాంతర వివాహాలు, అంబేద్కర్ విద్యా తదితర పథకాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఎక్కడైనా ఎస్సీ,ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు.జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డి.వి.యం.సి)వెంటనే ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,జిల్లాలో ఎస్సీ,ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం,నష్టపరిహారం చెల్లింపులు,రెసిడెన్షియల్ పాఠశాలల వివరాలు వంటి జిల్లా ప్రొఫైల్‌ను కలెక్టర్ వివరించారు.జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో 10వ,తరగతి విద్యార్థులు 85 శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.కులాంతర వివాహాల క్రింద మొత్తం 59 దరఖాస్తులు అందగా,6 జంటలకు రూ.15 లక్షల ప్రోత్సాహకాన్ని అందించామని తెలిపారు.నిధులు వచ్చిన వెంటనే మిగతా వారికి ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ,ఎస్టి కోటా ప్రకారం మంజూరు చేయాలని పేర్కొన్నారు.జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ,విద్యా,వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ,ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని,ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ,సెప్టెంబరు 2023 నుండి ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 62 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా,వాటిలో 19 కేసులు విచారణలో ఉన్నాయని, మిగతా కేసులకు చార్జ్‌షీట్ వేసినట్లు తెలిపారు.ఈ కేసుల్లో ఒకటిలో నిందితులకు శిక్ష విధించబడినట్టు పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో 32 కేసులకు సంబంధించి రూ.38.75 లక్షల నష్టపరిహారం బాధితులకు చెల్లించినట్లు తెలిపారు. విచారణలో ఉన్న కేసులన్నింటిపై నెలలోపే పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను సేకరించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ్ రావు,కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,నీలా దేవి, రాంబాబు నాయక్,రెణికుంట్ల ప్రవీణ్, ఆర్డీఓ అలివేలు,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రమేష్ బాబు,డిఎస్పీ మొగలయ్య,జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు,కుల సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జూలైలో ఇంజనీరింగ్ కౌన్సిలింగ్

మొదటిపేజీ తరువాయి..

విద్యార్థులు చేరుతున్నారు. నెక్స్ట్ వేవ్, బైట్ ఎక్స్ఎల్ టె-క్ ఎడ్, లీప్ స్టార్ట్, ఇం-టె-ల్లిపాత్ సంస్థలకు నోటీసులిచ్చాం. వివరణ కోసం ఈనెల 13 వరకు విద్యాసంస్థలకు గడువు ఇచ్చాం. డీమ్డ్ వర్సిటీతో ఒప్పందం చేసుకున్నట్టు- విద్యాసంస్థలు చెబుతున్నాయి. ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయి. డీమ్డ్ వర్సిటీల అంశం కోర్టు పరిధిలో ఉంది. బీ కేటగిరీ సీట్ల అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. బీ కేటగిరి సీట్ల కేటాయింపుపై ప్రభుత్వానికి లేఖ రాశాం. సిలబస్ మార్పుపై కసరత్తు చేస్తున్నాం. కోర్సుల ఎంపికపై విద్యార్థులకు హెల్ప్‌లైన్ ఏర్పాటు- చేస్తాం. ఉన్నత విద్యామండలిలో సంస్కరణలపై ప్రభుత్వానికి ప్రతిపాదించాం అని బాలకిష్టారెడ్డి తెలిపారు.

## 14న గద్దర్ అవార్డుల వేడుక

మొదటిపేజీ తరువాయి..

కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాట్లు- చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతున్నారు. కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు- 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్‌లోని హైటె-క్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.

## స్థానికులకే ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు- ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఆదినారాయణ, -ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, -ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్‌టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్‌టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి బలోపేతం చేసే దిశలో అడుగులు వేస్తున్నారన్నారని, రూ. 17,168 కోట్లు- కేటాయించారని తెలిపారు. పెసా నిబంధనలకు విరుద్ధంగా అటవీ శాఖ తెచ్చిన జిఓ 49 ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ఎలు కోరుతున్నారన్నారు. వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంట్టామని మంత్రి సీతక్క హామినిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ- సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. మన సంస్కృతితోనే మన అస్థిత్వం కపాడబడుతుందని, అందుకే మన సంస్కృతిని, కళలను కపాడుకునేలా చర్యలు తీసుకుంమని చెప్పారు. గిరిజన విద్యా సంస్థల్లో జాతి గొప్పతనాన్ని చాటేలా మన అటలు, పాటల ద్వారా మన సంస్కృతిని చాటి చెప్పేల చర్యలు తీసుకుందాంమన్నారు. జననం నుంచి మరణం వరకు ఆదివాసుల జీవితాలను అక్షర బద్ధం చేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామన్నారు. భద్రాచలం లో ఏర్పాటు- చేసిన -ట్రైబల్ మ్యూజియం తరహాలోనే ఇతర ఐటిడిఎల్లో మ్యూజియంలను, లైబ్రరీలను ఏర్పాటు- చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జాబ్ మేళాలను ఏర్పాటు- చేసి యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు. త్వరలో మహబూబాబాద్, ఆసిఫాబాద్లలో జాబ్ మేళాలు ఏర్పాచు చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖలో అంతర్ భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. గతంలో ఐటిడిఎ పరిధిలో ఉన్న 26 శాఖలను తిరిగి ఐటిడిఎ గోడుగు కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. అంబేద్కర్ ఓవర్సిస్ స్కాలర్ షిప్‌లో గిరిజన విద్య సంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు 40 నుంచి 50 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. గిరిజన ఎంఎల్ఎల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయాలను అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని సీతక్క హామినిచ్చారు. అంతకు ముందు మంత్రి సీతక్క సంక్షేమ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ కెఫటేరియాను ప్రారంభించి, -ట్రైబల్ దేవాలయాలను దర్శించుకున్నారు. గిరిజనులు, అటవీ ప్రాంత వాసులకే పరిమితమైన చిరు, తృణ ధాన్యాలు, కల్తీకి తావులేని సహజ సిద్ధమైన ఆటవీ ఉత్పత్తులతో తయారుచేసిన చిరుతిళ్లు, వంటకా లను రాష్ట్ర ప్రజలందరికి రుచి చూపేందుకు కెఫ్ ఏర్పాటు- చేసిందన్నారు. అటవీ ఉత్పత్తు లతో తయారుచేసిన చిరుతిళ్లు, ఇతర వంటకాలను ప్రజలందరికీ పరిచయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ వద్ద గల తెలుగు సంక్షేమ భవన్‌లో గిరిజన మ్యూజియం ముందు గిరిజన ఆహారశాల పేరుతో స్టాల్ ఏర్పాటు- చేశారు. 20 రకాల -ట్రైబల్ వంటకాలు ను అందుబాటు- లో ఉంచారు. మంత్రి సీతక్క గిరిజన వంటలను రుచి చూశారు. గిరిజన ఆడిటోరియంలో ప్రదర్శించిన ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం పోరాటం, అమరత్వం ఇతివృతంగా రూపొందించిన కొమరం భీమ్ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనను గిరిజన ఆదివాసి ఎంఎల్ఎ లతో

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967